

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 23 డిసెంబర్ 2025 పేజీలు 8


## గొర్రెల కాపరుల సంక్షేమమే ధ్యేయం

### - రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** గొర్రెల కాపరుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నది అని రాష్ట్ర పశుసంవర్ధక శాఖామంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కాపరుల కోసం ప్రమాద భీమాను 5లక్షల నుండి 10 లక్షల వరకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ మండలంలోని అప్పన్నపల్లి గ్రామంలో ఆయన నట్టల నివారణ మందు కార్యక్రమమును ప్రారంభించారు. మంత్రి శ్రీహరితో పాటు రాష్ట్ర మంత్రులు మహమ్మద్ అజారోద్దిన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి మంత్రి శ్రీహరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నట్టల నివారణ మందు కార్యక్రమానికి ప్రతిఏడాది రెండ్లు సార్లు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కూడా 4.5 కోట్లతో నిర్వహించామన్నారు. గొర్రెల కాపరుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనురుద్ రెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్ స్టేడియంను

## ఐపిఎల్ వేదికగా తీర్చిదిద్దుతాం

### - రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి








**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్** :మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌ను రాబోయే రోజుల్లో ఐపిఎల్ వేదికగా తీర్చిదిద్దుతాము అని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. క్రీడాకారుల సౌలభ్యం కోసం ఈ స్టేడియాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కాక వెంకటస్వామి వర్థంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన అంతర్ జిల్లా టి-20 క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంతజిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని స్టేడియం గ్రౌండ్‌ను అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర మైనార్టీ శాఖామంత్రి మహమ్మద్ అజారోద్దిన్ మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చేలా క్రికెట్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర పశు సంవర్తక క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ యువ క్రీడాకారులు ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. స్టేడియం అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర రవాణ శాఖామంత్రి పొన్నం ప్రభాకార్ మాట్లాడుతూ క్రికెట్

మిగతా 2లో

## యాసంగికి నీరు ఇవ్వకపోవడం అసమర్థత

### - మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు లో సోమవారం జూరాల ప్రాజెక్ట్ యాసంగి నీటి విడుదల అంశం పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి లు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా..మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..కృష్ణ నది ప్రవహించేదే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా..సరైన సమయంలో ప్రాజెక్ట్ లు కట్టకపోవడం వల్లే పాలమూరు జిల్లా కు ఈ దుస్థితి ఏర్పడిందని అని అన్నారు.నిజాం కాలంలో ఉన్నటువంటి ప్రాజెక్టు లను ఉమ్మడి ఏపీ లో రద్దు చేశారు. అని అన్నారు.బచావత్ ట్రిబ్యునల్ ద్వారా జూరాలకు నీటి కేటాయింపు జరిగిందనీ తెలిపారు. ఆరున్నర టీఎంసిలు మాత్రమే జూరాలలో ఉంటాయని అన్నారు. లక్ష పదివేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ముప్పై మూడు ఏళ్ళు పట్టింది అని విమర్శించారు. పూర్తిస్థాయి నీళ్లు నింపకుండా గేట్ లు తెరిచి పెట్టేవాళ్ళు కర్ణాటక రాష్ట్రంలో పరిహారం ఇవ్వకుండా నాలుగేళ్లు ఆపారు అని అన్నారు.తొమ్మిది టీఎంసిలు వాడుకోలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉంది అని విమర్శించారు. యాసంగికి క్రాప్ హాలీడే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఎంత దౌర్భాగ్యం అని అన్నారు. జూరాల కింద సొంత ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది అని అన్నారు.ఇంత భారీ వర్షాలు కురిసిన సాగునీళ్లు వాడుకోవడం లో అవగాహన లేదు అని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు బుద్ధి లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు రోజుకి అవసరమైన నీళ్ళు రెండు టీ ఏంసి లే,జూరాల ను భారీ ఎత్తిపోతల కు రిసోర్స్ గా వాడలేము అని తెలిపారు.ఇది చాలాసార్లు చెప్పినం అయినా అర్థం కావట్లేదు. అని పేర్కొన్నారు. శ్రీశైలం లో అట్టడుగున నీళు ళ్ళ వాడుకునే విధంగా ఏపీ ప్రాజెక్టు లు నిర్మాణం చేపట్టింది అని తెలిపారు. మనం అక్కడి నుండి నీళ్ళు తీసుకుంటాం అంటే వద్దు అంటారు వీళ్లు అని అన్నారు. పాలమూరు ప్రాజెక్టు కోసం 27,100 ఎకరాలు భూసేకరణ చేశాం అని తెలిపారు. రెండేళ్ల నుండి ప్రాజెక్టు పనులు పడావు పెట్టారు అని విమర్శించారు. 145 మెగావాట్ల సామర్థ్యం ఉన్న పంప్ లను ఏర్పాటు చేశాం అని పేర్కొన్నారు. కొడంగల్ నారాయణ పేట కు పాలమూరు రంగారెడ్డి నుండే నీళ్లు పోతాయి అని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు కి నీళ్లు పోతాయి అనీ పేర్కొన్నారు. అంతకంటే ఎక్కువ ఖర్చుతో కొడంగల్ నారాయణ పేట కు నీళ్ళు తీసుకెళ్తా అంటాడు. ఇది ఎలా అని అన్నారు. బీఆర్ఎస్ ఉన్నపుడు క్రాప్ హాలీడే పెట్టకుండా నీళ్ళు ఎట్లా ఇచ్చినం అని తెలిపారు. కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందిగా...నీళ్ళు అడగొచ్చు కదా? అని ప్రశ్నించారు. రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. అని అన్నారు. పాలనకు హాలీడే తీసుకోండి.. మీది పనికిమాలిన పాలన అని విమర్శించారు. షాప్ లో ఇవ్వడానికి చేతకాదు.. కానీ యాప్ లో యూరియా ఇస్తాడట ఇది ఎట్లా సాధ్యపడదని అన్నారు. నది పై ప్రాంతాలు ఎండిపోయిన....కింద ప్రాంతాలు బాగుండాలని చెప్పిన ఆంధ్రా పాలకులు,అదే నిజం అన్నట్లు పాలించిన మహా పురుషులు ఆంధ్రా పాలకులు,కల్వకుర్తి పంపులు రెండు వందల ఇరవై రోజులు నడిచాయి అని తెలిపారు.జూరాల మీద పాలమూరు రంగారెడ్డి పెట్టాలన్న ఆలోచన మూర?మైనది అని అన్నారు.ఎవరన్న అది మాట్లాడితే బుద్ధి లేని మాటలు అని అన్నారు. ఆధారరహితంగా,పూర్తి భిన్నంగా మాట్లాడిన వారిని ఏమనాలి అని ప్రశ్నించారు.ఏపీ కి 512 టి ఎం సి ,తెలంగాణ కు 299 టీ ఏం సి తాత్కాలిక ఏర్పాటు, అని తెలిపారు.ఏడాది కాలం కోసం ఇచ్చిన వెసులుబాటు అనీ గ్రహించాలని తెలిపారు. ఇవి ఉనికిలో ఉన్నాయి.. ఎవరు ఒప్పుకున్నది కాదు అని అన్నారు. అధిత్యనాథ్ దాస్ గారు ఏపీ నుండి నీటి వాటా పై సంతకం చేశారు. ఎస్ కే జోషి తెలంగాణ నుండి సంతకం చేశారు, అని తెలిపారు. కేసీఆర్ మరణ శాసనం చేశారని పిచ్చి మాటలు

మిగతా 2లో

## ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి తోడ్పడాలి

### - ఎమ్మెల్సీ కుచ్‌కుల దామోదర్ రెడ్డి




**తెలకపల్లి సూర్య న్యూస్ :** సర్పంచి, ఉపసర్పంచి, వార్డు సభ్యులు నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్సీ కూచికుల్ల దామోదర్ రెడ్డి అన్నారు, తెలకపల్లిలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచి వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉన్నత విలువలతో ముందుకు సాగుతూ ప్రజల మౌలిక వసతి సౌకర్యాలు ఏర్పాటులో ఆమోదయోగ్యంగా చర్చించుకుని నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు, సర్పంచి కె. చంద్రశేఖర్ కు ప్రజలు భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించినందుకు ఇకపై బాధ్యతతో నడుచుకోవాలని వివిధ అంశాలు సూచనలు చేశారు, ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వి. శ్రీను, వార్డు సభ్యులు, ప్రత్యేక అధికారి వెంకటయ్య, కార్యదర్శి భాస్కర్, సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపీపీ బండ పర్వతాలుపుర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలి

### : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** గ్రామాల అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు నిరంతరము ప్రజలకు అందుబాటు లో ఉండి

మిగతా 2లో



సూర్య
www.suryaa.com

మంగళవారం
23 డిసెంబర్ 2025

## ఐపిఎల్ వేదికగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

క్రీడాకారులు మంచి ఉద్దేశ్యంతో పోటీలో పాల్గొనడం వల్ల మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఐపిఎల్ వేదికకా స్టేడియాన్ని తీర్చిదిద్దేందుకు అందరు కృషి చేయాలని కోరారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి ఎపి జితేందర్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలి : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయాలని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు సోమవారము మండల పరిధిలోని అమ్మపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రంజిత్ కుమార్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు సీఎం రేవంత్ రెడ్డి పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మదనాపూర్ దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొత్తకోట ప్రశాంత్ కుమార్ కథలప్ప పాల్గొన్నారు.

## గ్రామాలలో ఘనంగా సర్పంచుల ప్రమాణ స్వీకారాలు - గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం



**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర కౌకుంట్ల మండలాల గ్రామాల సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా కొనసాగించారు. మండలంలోని వెంకటాయ పల్లి. సక్కరి రామాంజనేయులు. జీనుగారాల. కుమ్మరి నాగమ్మ సాయిలు. కౌకుంట్ల. నరేష్ కుమార్. వెంకటగిరి. వెంకంపల్లి. లక్ష్మం పల్లి. హజిలాపూర్. జ్యోతి ప్రభాకర్ గౌడ్. ఇలా తదితర గ్రామాలలో నేడు గ్రామాల సర్పంచ్ల ప్రమాణస్వీకారాలు ఘనంగా జరుపుకున్నారు వారితో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లను కూడా ప్రమాణస్వీకారం జరుపుకున్నారు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి గ్రామంగా మారుస్తామని సర్పంచులు మాట ఇచ్చారు గ్రామంలోని సమస్యలు ఏమైనా ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు



**అడ్డాకుల, సూర్యన్యూస్:** నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం అడ్డాకుల మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో ప్రమాణ స్వీకారం చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నూతన సర్పంచిగా దశరథ్ రెడ్డి, 12 మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర శాసనసభ్యుడు జి మధుసూదన్ రెడ్డి హాజరై కొత్త సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కొత్త పాలకమండలి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో, నాయకులు విజయమోహన్ రెడ్డి, నాగిరెడ్డి, వేగనాథ్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి రవీందర్ రెడ్డి, షఫీ అహ్మద్, పరశు రాములు, కమ్మరి జగదీష్, హనుమంతు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్ ఎస్పీ సమన్వయం

**గద్వాల సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ డిసెంబర్ 23 పర్యటన నేపథ్యంలో, జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రోటోకాల్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కలెక్టర్%-%పోలీస్ శాఖల సమన్వయంతో గవర్నర్ పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని అధికారులు పేర్కొన్నారు

## ధరూర్ గ్రామ సర్పంచిగా డి.ఆర్.విజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం



**ధరూర్ సూర్యన్యూస్:** మండలకేంద్ర నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం మహోత్సవం



వైభవంగానిర్వహించారు. ధరూర్ సర్పంచిగా డి.ఆర్.విజయ్ కుమారు,ఉప సర్పంచిగా ఈదన్న వార్డ్ మెంబర్లతో కలిసి పదవీ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం డి.ఆర్.విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు నాపై నమ్మకం పెట్టుకొని సర్పంచిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటీసి సభ్యులు డి.ఆర్.శ్రీధర్ మంజుల, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కర్రెన్న,మాజీ ఎంపిటీసి డి.ఆర్.శివలీల, మాజీ ఎంపిటీసి దౌలన్న, పంచాయతీ సెక్రటరీ తిరుపతి రెడ్డి, వార్డ్ మెంబర్లు గ్రామస్థులు ఉన్నారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీలో సంక్షేమాన్ని ఆదమరచిన అధికారులు

### - వడ్డేపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బోయ రామకృష్ణ



**రాజోలి సూర్య న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో బిజెపి పట్టణ కమిటీ వారితో పర్యటనకు వెళ్ళగా అక్కడ వీధిలైట్లు పనిచేయడం లేదు మరియు మిషన్ భగీరథ నీరు రాక తీవ్ర సమస్యలు ఉన్నాయని కొన్ని వార్డులలో మిషన్ భగీరథ నీరు నుంచి పురుగులు, నురగరావడం మురుగు నీరు రహదారులపై వస్తుండటం మరియు కాలనీ రహదారుల క్లీనింగ్ లేకపోవడం ఇలా చాలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు కాలనీలో ఉన్నాయని వీటిని పూర్తిగా మున్సిపాలిటీ అధికారులు గాలికొదిలేశరాని బీజేపీ అధ్యక్షులు బోయ రామకృష్ణ ఆరోపించారు. వెంటనే మున్సిపాలిటీలో ఉన్న సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోయ వెంకటేశ్వర్లు , పట్టణ ప్రధాన కార్యదర్శి సంజన్న గౌడ్, రాజశేఖర్ గౌడ్, అయ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ మండలంలో ఘనంగా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం





**ఊట్కూర్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో మూడో విడత ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 23 మంది ప్రజాప్రతినిధులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గెలుపొందిన ప్రజాప్రతినిధులు డప్పు మేళాల నడుమ భారీ ఊరేగింపుగా పంచాయతీ కార్యాలయాలకు చేరుకున్నారు. ఆయా అధికారులు ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఊట్కూర్ మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన మూడు గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు రాములు, మోహన్ నాయక్, జయమ్మలతో పాటు ఆయా గ్రామాల ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఊట్కూర్ గ్రామ సర్పంచ్‌గా ఎం. రేణుక భరత్, ఉప సర్పంచ్‌గా ఆర్. రమేష్‌తో పాటు వార్డు సభ్యులు బాధ్యతలు చేపట్టారు. సమస్తాపూర్ సర్పంచ్‌గా జయప్రకాశ్ రెడ్డి, లక్ష్మీపల్లి సర్పంచ్‌గా రేణుక, కొత్తపల్లి సర్పంచ్‌గా నరసింహ, మొగ్ధంపూర్ సర్పంచ్‌గా తిరుమలేష్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్‌గా కుమ్మరి బస్వరాజ్, పగిడిమర్రి సర్పంచ్‌గా ఎండి. జాఫర్ ప్రమాణ స్వీకారం చేశారు. అమీన్పూర్ సర్పంచ్‌గా టప్ప నాగేష్, ఓబులాపూర్ సర్పంచ్‌గా సత్యనారాయణ రెడ్డి, తిప్రాసుపల్లి సర్పంచ్‌గా విజయలక్ష్మి, బిజ్వార్ సర్పంచ్‌గా కొల్లంపల్లి అంజయ్య, కొల్లూరు సర్పంచ్‌గా సింగారం సువర్ణ, చిన్నపోర్ల సర్పంచ్‌గా గాండ్ల నికిత, అవుసలోనిపల్లి సర్పంచ్‌గా దాసరి ఎల్లమ్మ, ఎడవెల్లి సర్పంచ్‌గా ఆంజనేయులు, పెద్దపోర్ల సర్పంచ్‌గా బోయిన్పల్లి కాశమ్మ, మల్లేపల్లి సర్పంచ్‌గా కథలప్ప, పెద్ద జట్రం సర్పంచ్‌గా వాకిటి వెంకటేష్, పులిమామిడి సర్పంచ్‌గా కె. త్రివేణి ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీడీవో కిషోర్‌కుమార్, పంచాయతీకార్యదర్శులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## యాసంగికి నీరు ఇవ్వకపోవడం అసమర్థత

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతున్నారు అని విమర్శించారు.సీఎం రేవంత్ కి సలహాదారుగా పెట్టుకున్న అధిత్యనాథ్ దాస్ పెట్టిన సంతకం పెట్టినట్లు తెలిపారు. ఆయన్ను అడగండి... ప్రెస్ మీట్‌పెట్టి చెప్పించండి అని తెలిపారు. ఎందుకు సంతకం చేశారో ఆయన్ను అడిగితే చెప్తాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సముద్రంలో కలిసే నీళ్ళు మనకు రావాలని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేశారు. జూరాల 19 టీ ఏం సి నుండి తొమ్మిది కి ఎందుకు వచ్చిందో కాంగ్రెస్ నాయకులకు తెలుసు అని అన్నారు. మక్తల్ లో రెండు లక్షల ఎకరాలకు బీమా నుండి నీళ్ళు వస్తున్నాయి అని అన్నారు.ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచుతున్నారు అని తెలిపారు.జిల్లా కేంద్రం మొత్తం ఖాళీ చేయాలనుకుంటున్నారు అని తెలిపారు. నీళ్ళు ఆపాల్సింది పోయి.. చెక్ డ్యాం లు కూల్చివేస్తున్నారు అని అన్నారు. సాగు, తాగు నీళ్లు అందించి ఈ ప్రాంతం కరువు తీర్చారు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి సోయి లేదు,ఇరిగేషన్ మంత్రికి సబ్జెక్ట్ లేదు,ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీస అవగాహన లేదు అని తెలిపారు. మంత్రులు హెలికాప్టర్ వేసుకొని వస్తె కూడా జూరాల లో నాలుగు వందల మెజారిటీతో బీ ఆర్ ఎస్ గెలిచినం అని తెలిపారు. కొడంగల్ కి పైప్ లైన్ ద్వారా నీళ్లు తీసుకొని పోతాం అంటే ఊరుకునేది లేదు అని అన్నారు. మా నీళ్ళు తీసుకుపోతే నర్వ, ఆత్మకూరు,అమరచింత ఎడారి గా మారుతుంది అని తెలిపారు. పరిహారం విషయంలో కూడా మా ప్రజలకు ప్రభుత్వం అన్యాయం చేస్తుంది అని అన్నారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ గురించి కేసీఆర్ గారు క్లుప్తంగా వివరించారు. సీఎం,మంత్రులకు జ్ఞానోదయం అవుతుందని అనుకున్నాం అని అన్నారు.పాలమూరు బిడ్డ అని ఎన్నికల్లో 12 సీట్లు గెలిచారు అని తెలిపారు. రెండేళ్ల కాలంలో పాలమూరు కి ఒరిగింది ఏంటి?రెండేళ్ల కాలం వృధా చేశారు..కరివెన వరకు నీళ్లు వచ్చేవి అని అన్నారు. నీళ్ళు ఇద్దామనే చిత్తశుద్ధి లేదు అని అన్నారు. ఎందుకు ప్రాజెక్టు ఆపారు అనే దానికి సమాధానం లేదు,జూరాల ఆయకట్టుకు ఇబ్బంది లేకుండా కేసీఆర్ గారు డిజైన్ చేశారు అని తెలిపారు.కోయిల్ సాగర్ నిండు కుండలా ఉండేందుకు కరివెన కాలువ సైజ్ పెంచారు అని అన్నారు. కుర్చీ ఎక్కాక ప్రజా సేవ కోణం లో పాలించాలి అని సూచించారు. కానీ పార్టీ,రాజకీయాలు చేస్తూ కేసీఆర్ గారికి పేరు వస్తుందని పక్కన పెట్టారు అని పేర్కొన్నారు. ప్రతిసారి యాసంగి లో జూరాల ఆయకట్టు కి ఇబ్బంది అవుతుంది అని అన్నారు. కేసీఆర్ హయంలో జూరాల కు వరద వస్తుంటే మాకు ముందే సమాచారంతో నీళ్ళు ఎత్తిపోసే వాళ్ళం, కృష్ణ లో వరద వచ్చిన 42 రోజుల తరువాత ఎత్తిపోతల ప్రారంభించారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపిపీ బంగారు శ్రీనివాసులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచ్‌లు





**మాగనూర్ సూర్య న్యూస్ :** ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన గ్రామపంచాయతీ సర్పంచులు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు. మండల కేంద్రము తో పాటు వడ్వాడ్, కొల్పూర్, అడవి సత్కారం, పుంజునూరు, గురువ లింగంపల్లి , తాలంకేరి, కొత్తపల్లి, వర్కూరు, అమ్మపల్లి, మందిపల్లి , నేరేడగం దొడ్డి, ఉజ్జల్లి ,బైరంపల్లి , నేరడగం, అమ్మపల్లి, పర్మంన్ దొడ్డి, ఆయా గ్రామాల్లో నూతన సర్పంచులు, ఉపసర్పంచులు ,వార్డు మెంబర్లుతో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించి పదవి బాధ్యతలు చేపట్టారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి వైపు నడిపిస్తామని నూతన సర్పంచులు పేర్కొన్నారు.

## సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన గంగి రెడ్డి





**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండల కేంద్రంలో ప్రజల చేత ఎన్నుకోబడిన గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా గంగిరెడ్డితో పంచాయితి సెక్రటరీ కె. కృష్ణయ్య ప్రమాణ స్వీకారం చేయించారు తరవాత వార్డు సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా అభిమానులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అలాగే గ్రామంలో డ్రైనేజీలు, వీధి దీపాలు,మరుగుదొడ్లు,గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరడమైనది,నేను నువ్వు అనే భేదాభావం లేకుండా గ్రామప్రజలందరినీ సమ దృష్టిలో ఉంచుకొని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు. యువకులు .మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం



**సూర్యన్యూస్:** చిన్నం బావి రెండేళ్ల నిరీక్షణ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ల ప్రమాణస్వీకారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శుల చేతుల మీదుగా ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని బెఖ్యం గ్రామంలో కమల భాయ్ మియాపూర్ గ్రామంలో ఓడే ఆంజనేయులు లక్ష్మీ పల్లి గ్రామంలో ఇటిక్యాల పెంటమ్మ మంత్రి జూపల్లి కృష్ణారావు స్వగ్రామము అయినా పెద్దదగడ గ్రామంలో ఉడతల భాస్కర్ చిన్నమారు గ్రామంలో శంకర్సర్పంచ్లుగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తూ తమల్ని నమ్మిన ప్రజల కోసం అభివృద్ధి సంక్షేమ పథకాలను నిరంతరం అందిస్తూ ప్రభుత్వ ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తామని పలువురు సర్పంచులు పేర్కొన్నారు.

## ఘనంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం గెలుపొందిన నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఆరేపల్లి నందు సర్పంచ్ గా రామచంద్రయ్య, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు. బాల కృష్ణ పురం నందు సర్పంచ్గా సత్తన్న ఉపసర్పంచ్వార్డ్ మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు, దేవరపల్లి నందు వెంకటేశ్వరమ్మ సర్పంచ్ గా ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మేడపల్లి చేన్న రాయుడు ఉప సర్పంచ్, గుంటిపల్లి సర్పంచ్ గా సత్యన్న, జూరాల సర్పంచ్ గా చిన్న నరసింహులు, మోట్లంపల్లి సర్పంచ్ గా పూర్ణిమ భాయ్, తిప్పడం పల్లి సర్పంచ్ గా డి సుజారితమ్మ, కతేపల్లి సర్పంచ్ గా శ్రీనివాసరెడ్డి, తూంపల్లి సర్పంచ్ గా భావన దామోదర్ రెడ్డి, రేచింతల సర్పంచ్ గా ప్రశాంతి కిరణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాలు ఎంపీ ఓ శ్రీరామ్ రెడ్డి గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం పాటుపడతాం : సర్పంచుల పదవి బాధ్యతలు



**సూర్య ఉండవల్లి న్యూస్ :** గ్రామాలను అభివృద్ధి కోసం పనిచేస్తామని కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని 15 గ్రామ పంచాయతీలోని సర్పంచులు వార్డు నంబర్లు పదవి బాధ్యతల ప్రమాణస్వీకారం చేపట్టారు. ఆయా పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు నెంబర్లు కూడా ప్రమాణస్వీకారం చేసి ఘనంగా పూలమాల శాలువాలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచు ఉపసర్పంచ్ బాధ్యతల అనంతరం పంచాయతీ కార్యాలయంలో గ్రామ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి పాటుపడతామని సర్పంచులు పేర్కొన్నారు. మండల కేంద్రం లోని సర్పంచ్ నాగరాజు బాధ్యతలు నిర్వహణ అనంతరం గ్రామ పరిశుభ్రత వీధి దీపాలు డ్రైనేజీలు వంటి సమస్యలపై అధికారులతో చర్చించి సమీక్షించారు.

## సర్పంచులను సత్కరించిన డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

### - డిసిసి జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



**పాలమూరు సూర్య న్యూస్:** సోమవారం హన్వాడ మండలం లోని పలు గ్రామాల్లో సర్పంచులు ఉపసర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని ఘనంగా సత్కరించారు. కొనగట్టవల్లి, మాదారం,నాగంబాయి తండా, అడవి షేక్పల్లి, ఎనిమిది తండా సర్పంచులు, ఉపసర్పంచ్లు గడ్డం కోమయ్య మంజుల శ్రీశైలం సుధాకర్ గౌడ్, మంజుల వెంకటరెడ్డి లోకేష్ నాయక్ మాణిక్య బాయ్ బొట్టు శ్రీను కవిత దీని భాయి నరేష్ లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం కలిసికట్టుగా కృషి చేయాలని, సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బేక్కరి అనిత మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, బెనహర్,జహీరక్టర్, ప్రవీణ్ కుమార్,చందు యాదవ్, రియాజ్,రాకేష్ పాల్గొన్నారు.

# గ్రామాల సంక్షేమానికై నూతన సర్పంచ్ కృషి చేయాలి

## - నూతన గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న సరిత

**మల్దకల్ సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లుగా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలం పెద్దపల్లి, పావనంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి, పావనం పల్లి గ్రామ సర్పంచిగా రాజేశ్వరి రామాంజనేయులు, సద్ద లోని పల్లి గ్రామ సర్పంచిగా బెల్లం నర్సింహులు నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం వేడుకలలో సరితమ్మ పాల్గొన్నారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ: సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు..కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం పట్ల ప్రజలు ఏ నమ్మకంతో గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని,గ్రామాల్లో సుపరిపాలన అందించాలని కోరారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా,గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అప్పుడే గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు, మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సరితమ్మ పేర్కొన్నారు..నూతన ప్రజాప్రతినిధులు







గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, గోపాల్, రామాంజనేయులు, ఆంజనేయులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,దడవాయి నర్సింహులు, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా నూతన సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**రేవల్లి సూర్య న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి గ్రామంలో గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.నమ్ముకున్న నాయకుని ప్రమాణ స్వీకారానికి ప్రజలు యువత మాజీ నాయకులు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సర్పంచులు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని,ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ అందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని పక్షపాతాలు. భేదాభిప్రాయాలు . మనస్పర్ధలు పెట్టుకోకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని హామీచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. బాణసంచా కాల్పులు, డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యకర్తలు, మద్దతుదారులు నూతన సర్పంచ్ వార్డు సభ్యులను పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ?గ్రామాన్ని ముందుండి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలను గ్రామ సమస్యలను. ముందుండి తీర్చాలని. ప్రజలు కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శ్ లు,గ్రామ పెద్దలు,







యువకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మండల పరిధిలో ని ఆయా గ్రామ నూతన సర్పంచ్ లు రేవల్లి : టప్ప రాజయ్య, తల్పునూరు : గౌండ్ల పావని, బండ రావిపాకుల : ధూపం రాజు, కేశంపేట్ : బాదేపల్లి రేవతి, కొంకలపల్లి : పామాపురం రేణుక, శానాయిపల్లి : మేకల కృష్ణయ్య, నాగపూర్ : లోడే అంజలమ్మ, గౌరీదేవి పల్లి : సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, పాత తండా : సభావత్ శ్రీను నాయక్.

# కొలువుతీరిన గ్రామపంచాయతీ పాలకవర్గం

**- సర్పంచ్‌లలో పురుషులు 13, మహిళలు 10**
**- పిన్న వయస్సులో లలిత (26)**
**- పెద్ద వయస్సులో జ్ఞానేశ్వర్ రెడ్డి(62) సర్పంచులు**

**లింగాల, మేజర్‌న్యూస్:** పంచాయితీ ఎన్నికల మహాసంగ్రామం ముగియడం తో కొత్త పంచాయితీ పాలకవర్గం సోమవారం కొలువు తీరింది. ప్రత్యేకాధికారుల నుంచి కొత్త సర్పంచ్లు తమ బాధ్యతలను స్వీకరించారు. కొత్త గ్రామపంచాయతీ పాలక వర్గంపై ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు.సోమవారం గ్రామపంచాయతీల పాలకమండలి సభ్యులచే అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. మండలంలో 23 గ్రామపంచాయతీల కుగాను ఒక అప్పాపూర్ పెంట సర్పంచిగా నిమ్మల శివమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా 22 గ్రామ పంచాయతీలకు, 206 వార్డులలో18వార్డులు ఏకగ్రీవం కాగా, మిగతా 188 వార్డుల్లో ఎన్నిక జరిగింది. కాంగ్రెస్ మద్దతుదారులు అధికంగా 11 స్థానాలను కైవసం చేసుకోగా, బిఆర్ఎస్ 7 స్థానాలను వశం చేసుకుంది. 4 స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. 1 ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్లలో 13 మంది పురుషులు, 10 మంది మహిళలు ఉన్నారు.20 మంది విద్యావంతులు. మిగతా ముగ్గురు అప్పాపూర్ పెంట, అవుసలికుంట, దత్తారం మాత్రం చదువుకోలేదు. పురుషులలో ఇద్దరు బిటెక్ పూర్తి చేశారు. ఒకరు బి ఏ, హిందీ పండిత్ శిక్షణ తీసుకున్నారు. ఒకరు డిగ్రీ, నలుగురు ఇంటర్,ముగ్గురు పదవ తరగతి లోపు చదువుకోగా ఒకరు నిరక్షరాస్యులు.మహిళల్లో ఒకరు బీఎస్సీ కంప్యూటర్, ఒకరు ఎంఏ పొలిటికల్ సైన్స్, ఒకరు బీఎస్సీ బీఈడీ పూర్తి చేశారు.నలుగురు పదవ తరగతి లోపు చదువుకున్నారు. ఇద్దరు నిరక్షరాస్యులు ఉన్నారు. పిన్నవయసులోనే సర్పంచులుగా మహిళల్లో 26 ఏళ్ల వయస్సు లోనే




నేనావత్ లలిత (చెన్నంపల్లి) పురుషుల్లో 28 ఏళ్ల వయసులో కాట్రావత్ రవీందర్ (జిలుగుపల్లి) సర్పంచ్లుగా ఎన్నికై తమ రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. కొత్త కుంటపల్లి సర్పంచ్ జ్ఞానేశ్వర్ రెడ్డి 62 ఏళ్లు అందరిలో కన్న వయస్సులో పెద్దవారుగా ఉన్నారు.అందరు వ్యవసాయదారులు, సాధారణ గృహిణులు కావడం విశేషం. మండలంలోని చాలా తయా మంది సర్పంచ్లకు అదృష్టం వరించిందని చెప్పాలి. ప్రభుత్వం అమలుచేస్తున్న రిజర్వేషన్తో ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వారు ఎందరికో అవకాశాలు కలిసివచ్చాయి. ఏది ఏమైనా ఎన్నికల ప్రచారంలో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన సర్పంచ్లు మాట నిలుపుకోవాలని ప్రజలు అంటున్నారు.

## రామ్ రెడ్డి పల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తా

### - సర్పంచ్ కర్నాటి యాదవ రెడ్డి





**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోనిరాం రెడ్డి పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచి కర్నాటి యాదవరెడ్డి అన్నారు, సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచి కర్నాటి యాదవ రెడ్డి, ఉప సర్పంచ్ కొమ్ము కిష్టమ్మ, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు, కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, కార్యదర్శి ఉమాదేవి, గ్రామ మాజీ సర్పంచి మామిడాల లావణ్య మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కడుకుంట్ల శ్రీధర్ రెడ్డి, మామిడాల భగవాన్ రెడ్డి, కాంగ్రెస్పార్టీ నాయకులు చింత కృష్ణయ్య %ఎ% నిరంజన్ ఆవుల బాలస్వామి అతినారపు లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం



**కోడేరు, సూర్య న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం నూతల సర్పంచ్ ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోడేరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దగ్గర నూతన సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విజయకుమార్ నూతన సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ మాసయ్య అదేవిధంగా వార్డు నెంబర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీల మేరకు గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తానన్నారు. గ్రామంలో పేరుకుపోయిన పలు సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో అభివృద్ధిలో ముందుకు సాగుతానని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కోడేరు మండల కేంద్రం ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేక వెనకబడిపోయిందన్నారు. కోడేరు మండల కేంద్రానికి సరైన రాకపోకలు లేకపోవడంతో మరింత వెనక్కు నెట్ట వేయబడిందని, అందుకుగాను సరైన ప్రణాళిక బద్ధం గా ముందుకు సాగి రవాణా సౌకర్యంతో పాటు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల మండలంలో ఘనంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** మండలంలోని 27 గ్రామపంచాయతీలకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్, సంబంధిత అధికారుల సమక్షంలో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన ప్రజాప్రతినిధులను ఉత్సాహంగా అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచులను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఆశీర్వదించారు. గ్రామాల్లో నూతన నాయకత్వం రావడంతో అభివృద్ధి పనులు వేగవంతం కావాలని ప్రజలు ఆకాంక్షించారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచులు మాట్లాడుతూ, పల్లెల్లో ఉన్న ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పల్లెల్లో ప్రగతి, అభివృద్ధికి కొత్త సర్పంచులు బాటలు వేయనున్నారని, ప్రజల సహకారంతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని వారు పేర్కొన్నారు. నూతన పాలకమండలితో ఉప్పునుంతల మండల గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు.

# సర్పంచ్‌లకు స్వాగతం పలుకుతున్న సమస్యలు

### - కొలువు తీరిన పంచాయతీ కొత్త పాలకవర్గం









**లింగాల, సూర్య,న్యూస్:** అనేక హామీలు ఇచ్చి ప్రజల ఆదరాభిమానాలతో గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన సర్పంచులకు ఆయా గ్రామాలలో అనేక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇప్పటివరకు పంచాయతీలకు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉండేవి. ప్రత్యేక అధికారుల పాలన ఆశించిన మేరకు అభివృద్ధి సాధించలేకపోయింది. సుమారు రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలకు పాలకవర్గాలు లేక పల్లె పాలన అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిన నిధులు లేమీ ఇప్పటివరకు పల్లె ప్రగతి బాటపట్టలేదు. దీంతో స్థానిక కార్యదర్శులు ఎలాగోలా నెట్టుకు వచ్చారు. కార్యదర్శులు తమకున్న అధికార పరిధిలో పరిపాలన అందించిన ప్రజా ప్రతినిధులు లేక ప్రజలు సైతం సమస్యలను భరిస్తూ వచ్చారు. పాలకవర్గాలు ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులు ఆలస్యమైన సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజల కనీస అవసరాలు అయినా తాగునీరు, వీధిదీపాలు, మురుగు కాలువలు శుభ్రం చేయించే పరిస్థితి ఉండేది. జిల్లా అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలకు స్థానిక సమస్య వివరించి అదనపు నిధులు రాబట్టేందుకు పాలకవర్గాలు ప్రయత్నించేవారు.పంచాయతీ పాలకవర్గం పాలన ముగియడంతో వివిధ శాఖలకు చెందిన అధికారులకు ప్రత్యేకాధికారులుగా నియమించడంతో వారు ఆయా గ్రామాలకు చుట్టపు చూపరులు గా వెళ్లిరావడం తప్ప గ్రామాలలో నెలకొన్నసమస్యలపైగాని, వాటిని పరిష్కరించడంలో గాని ఎలాంటి శ్రద్ధ చూపలేదు. అప్పుడప్పుడు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకాధికారుల వద్దకు వెళ్ళి నివేదికపై సంతకాలు తీసుకోవడమేకాని గ్రామంవైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. దీంతో సుమారు 23 నెలల నుండి అనేక సమస్యలు గ్రామాలలో తిష్టవేసి ఉన్నాయి. ముఖ్యంగా గ్రామ పారిశుద్ధ్యం, వీధి బల్బులు, తాగునీటి సమస్య, మురుగునీటి కాలువలు, అంతర్గత రహదారులు ఇలా అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా ఎక్కడవేసిన గొంగళి అక్కడ అనే రీతిలో ఉన్నాయి. చాలా గ్రామ పంచాయతీల ఖజానాలలో చిల్లిగవ్వ కూడాలేదని, చేసిన పనులకే ఇంకా తాజా మాజీ సర్పంచ్లకు బకాయిలు ఉన్నాయని సంబంధిత పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు.సోమవారం పదవీ బాధ్యతలు తీసుకున్న సర్పంచ్ లకు, పాలకమండలి సభ్యులకు మున్ముందు ముళ్లబాట తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటే ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారం పడి ఉండి, మురుగు నీటి కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు రహదారులపై పారుతూ, పారిశుద్ధ్యం పూర్తిగా లాపించి దోమలకు నిలయాలుగా మారాయి. పారిశుద్ధ్యం పనులను చేపట్టాలంటే ఉపాధి హామీపథకం ద్వారా కూలీలను నియమించి వారి ద్వారా పనులు చేయించేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని పలువురు కొత్త సర్పచు లు అంటున్నారు. మురుగునీటి కాలువలు పూర్తిగా పూడుకు పోవకు పోవడంతో పూడిక తీయించాల్సిన అవసరం ఉంది. మిషన్ భగీరథ పనులు అసంపూర్తిగా ఉండటంతో తాగునీటి సమస్య కూడా గ్రామాల్లో నెలకొని ఉంది. పూర్తిస్థాయిలో నీటిని అందించేందుకు అంతర్గత పైపులైన్లు వేయడంతోపాటు ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇవేగాక ఇతర సమస్యలు అనేకం ఉన్నాయి. ఇది ఇలా ఉండగా కొత్తగా బాధ్యతలు తీసుకోబోతున్న సర్పంచ్లు తమ సొంత డబ్బులతో ఏదైనా కొత్త పనులను చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీలను నిలబెట్టు కునేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా సొంత డబ్బులతో ఆ పనులు చేసి, ప్రభుత్వం నుంచి డబ్బులు వచ్చిన తరువాత తీసుకుందామనే ఆలోచనలో కూడా కొందరు ఉన్నారు.మొత్తంమీద సోమవారం బాధ్యతలు తీసుకున్న సర్పంచ్ లకు గ్రామాల్లో అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయి.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న.. సర్పంచ్ డిజె శీను నాయక్

### - చెన్నెంగులగడ్డ తండాలో మొదటి ఆడబిడ్డను జన్మనిచ్చిన మహిళలకు పది వేల ఆర్థిక సాయం అందజేత





**బాలానగర్ సూర్య:** ఎన్నికల్లో ఇచ్చిన హామీనీ చేన్నెంగుల గడ్డ తండా సర్పంచ్ డీజే శ్రీను నాయక్ నిలబెట్టుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు మొదటి ఆడబిడ్డ పుడితే 10 వేల ఆర్థిక సహాయం చేస్తానన్న హామీని ప్రమాణస్వీకారం చేసిన రోజే నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ డిజె శీను మాట్లాడుతూ చేన్నెంగుల గడ్డ తండాలో జరుప్లా సుగుణ అనే మహిళ ఆడబిడ్డను ప్రసవించిన సందర్భంగా ఆమెకు పదివేల ఆర్థిక సాయం అందజేశానని చేన్నెంగుల గడ్డ తాండ గ్రామ పంచాయతీలో మొదటి ఆడబిడ్డను జన్మనిచ్చిన ప్రతి ఒక్క మహిళకు పదివేల ఆర్థిక సహాయం ఇచ్చిన హామీ ప్రకారం తప్పకుండా అందజేస్తానని అలాగే సిసి రోడ్ల ఏర్పాటు అండర్ డ్రైనేజీ వ్యవస్థ పాఠశాల అంగన్వాడి బలోపేతంతో పాటు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేసి చేన్నెంగుల గడ్డ తండాను ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ డిజె శీను తెలిపారు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆదరించి పట్టం కట్టారు అభివృద్ధి చేసి చూపిస్తా

### - సర్పంచ్ కాట్రావత్ రాజు నాయక్

### - ఉంటుకుంట తండాలో కొలువు దీరిన కొత్త పాలక వర్గం



**బాలానగర్ సూర్య :** ఆదరించి నన్ను సర్పంచ్ గా గెలిపించారని మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కాట్రావత్ రాజు తెలిపారు. మండల పరిధిలోని ఉంటూకుంట తండా నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కాట్రావత్ రాజు నాయక్ కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులు మరియు ఉపసర్పంచ్ పాలకవర్గంతో కలిసి సోమవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం రాజు నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన నా తండా గ్రామ పంచాయతీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఉంటు కుంట తండా గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ల ఏర్పాటు అండర్ డ్రైనేజ్ అంగనవాడి పాఠశాల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామపంచాయతీ అభివృధి కోసం అనునిత్యం కృషి చేస్తాననీ అంతేకాకుండా ఎన్నికల్లో నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని సర్పంచ్ కాట్రావత్ రాజు నాయక్ తెలిపారు.

## చింతకుంట తండాలో వార్డు సభ్యులుగా ఎన్నికైన అన్న చెల్లెలు

### - అభినందనలు తెలిపిన తండా వాసులు



**బాలానగర్ సూర్య :** మండల పరిధిలోని చింతకుంట తండా గ్రామ పంచాయతీలో ఒకే కుటుంబానికి చెందిన సూర్య నాయక్ విజయ శాంతి అన్న చెల్లెలు ఇద్దరు వార్డు సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు, సోమవారం అన్నా చెల్లెలు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా చింతకుంట తండా గ్రామ వార్డు సభ్యుల గా ఎన్నికైన సూర్య నాయక్ విజయశాంతి లకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు.

## చింతకుంట తండా అభివృద్ధియే నా ప్రథమ లక్ష్యం - సర్పంచ్ జరుప్లా లక్ష్మణ్ నాయక్





**బాలానగర్ సూర్య :** మండల పరిధిలోని చింతకుంట తండా నూతన గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన జరుప్లా లక్ష్మణ్ నాయక్ కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులు మరియు ఉపసర్పంచ్ పాలకవర్గంతో కలిసి సోమవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన నా తండా గ్రామపంచాయతీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని చింతకుంట తండా గ్రామపంచాయతీలో సీసీ రోడ్ల ఏర్పాటు అండర్ డ్రైనేజ్ అంగనవాడి పాఠశాల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి చింతకుంట తండా అభివృధి కోసం అనునిత్యం కృషి చేస్తానని యువకులకు విద్యా పరంగా ఉద్యోగ పరంగా అవకాశాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ను ఇస్తానని తండలో ఉన్న యువకులు చెడు దారిన వెళ్లకుండా సన్మార్గాన్ని ఎంచుకోని తల్లితండ్రులతో పాటు గ్రామాన్ని మంచి పేరు తీసుకురావాలని సూచించారు అంతేకాకుండా ఎన్నికల్లో నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన నూతన సర్పంచ్‌లు



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలో ఉన్న 24 గ్రామ పంచాయతీలలో నూతన సర్పంచ్ లు సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. తాండ్ర గ్రామపంచాయతీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సూపరిండెంట్ యాదయ్య పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి మొదటి సమావేశం నిర్వహించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల కార్యదర్శులు గ్రామ పాలకుల ప్రమాణ స్వీకారం అనంతరం మొదటి సమావేశం నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవాలను పురస్కరించుకొని గ్రామపంచా యతీలను సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని ఆయా గ్రామాల సర్పంచ్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## నేడు సర్పంచులు ఉపసర్పంచులకు సన్మానం - డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్



**పాలమూరు సూర్య న్యూస్:** నేడు మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా విజయం సాధించిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు కు సన్మాన కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని మహబూబ్‌నగర్ నియోజకవర్గం లోని నూతన గ్రామ సర్పంచ్లు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, మండల అధ్యక్షులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రాజు నాయక్ తండా అభివృద్ధికి కృషి చేస్తా : సర్పంచ్ రాము నాయక్



**కోయిలకొండ సూర్య న్యూస్:** గిరిజనులు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించినందుకు రాజు నాయక్ తండా అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ రాము నాయక్ తెలిపారు. సోమవారం మండలంలో ఉన్న రాజు నాయక్ తండాలో సర్పంచులు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకరణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గిరిజనులకు అందేలా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.గ్రామంలో ఉన్న గిరిజనులకు నిరంతరం అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని ఆయన ఆమె ఇచ్చారు.

# వాయిల్ కుంట తండా ప్రజలకు రుణపడి ఉంటా

### - మండలంలోనే గ్రామపంచాయతీని అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలుపుతా
### - సర్పంచ్ నేనావత్ నీలమ్మ లింగు నాయక్




**బాలానగర్ సూర్య :** సర్పంచ్ ఎన్నికల్లో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా వాయిల్‌కుంట తండా గ్రామ పంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని బాలానగర్ మండలంలోనే గ్రామ పంచాయతీని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతానని సర్పంచ్ నేనావత్ నీలమ్మ లింగు నాయక్ తెలిపారు ఆదరించి అవకాశం కల్పించిన మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని వారు తెలిపారు. మండల పరిధిలోని వాయిల్ కుంట తండా లో సోమవారం కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులు మరియు ఉపసర్పంచ్ పాలకవర్గంతో కలిసి సోమవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నీలమ్మ లింగు నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న తండా గ్రామ పంచాయతీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని వాయిల్ కుంట తండా గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ల ఏర్పాటు అండర్ డ్రైనేజ్ అంగనవాడి పాఠశాల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామ పంచాయతీ అభివృధి కోసం అనునిత్యం కృషి చేస్తాననీ నన్ను సర్పంచ్ గా ఏకగ్రీవం ఎన్నుకునేందుకు కృషి చేసిన వాయిల్ కుంట తండా గ్రామ పంచాయతీ పెద్దలకు వివిధ పార్టీల నాయకులకు మహిళలకు యువకులకు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని నీలమ్మ లింగ నాయక్ తెలిపారు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

# కొలువుదీరిన సర్పంచులు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నవాబుపేట మండలంలో సోమవారం కొత్త గ్రామపంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. ఆయా పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచులు పదవీ బాధ్యతలు స్వీకరించారు.మండలంలో 42గ్రామ పంచాయతీలు ఉండగా,నూతనంగా ఎన్నికైన సర్పంచులు అమ్మాపూర్-రవనీల,బట్టోని పల్లి తండా-స్వాతి, చెన్నారెడ్డిపల్లి-బడుగుల నవనీత, చౌడూర్-కోట సునీత, ధర్పల్లి-కావలి బాలకిష్టమ్మ, దయాపంతులపల్లి-కమలమ్మ, దేపల్లి-ప్రణవి, దొడ్డిపల్లి-సువర్ణ, గురుకుంట-రవీందర్ రెడ్డి, హాజీలాపూర్-లక్ష్మమ్మ, హన్మసానిపల్లి-భీమయ్య, ఇప్పటూర్-రవి కిరణ్, జంగమయ్యపల్లి-విశాల, కాకరజాల-రాజు, కాకరజాల తాండ-సంతోష్ నాయక్, కాకర్లపహాడ్-బాలయ్య, కామారం-వెంకటేష్, కారుకొండ-సంతోషి కుమారి, కారూర్-శంకర్, కేశవరావుపల్లి-వెంకటయ్య, కిషన్ గూడ-లవడ్యాలచ్చి, కోలగుట్టతాండ-కమలమ్మ, కొల్లూర్-సేవ్య నాయక్, కొండాపూర్-రాఘవేందర్, కూచూర్-సుమతి, లింగంపల్లి-ఎర్రోళ్ల యాదగిరి, లోకిరేవు-అనసూయ, మల్లారెడ్డిపల్లి-తోట రాములు,మెట్టుగడ్డ తాండ-లక్ష్మణ్ నాయక్, నవాబుపేట-గీతారాణి, పల్లెగడ్డ-బాలరాజు, పుట్టోనిపల్లి-సంగీత, పోమాల్-కవిత, రామ్ సింగ్ తాండ-జ్యోతి, రేకుల చౌడపూర్-అఖిల, రుద్రారం-రవి, సిద్దోటం-మల్లేష్ గౌడ్, తీగలపల్లి-లక్ష్మమ్మ, తిమ్మాయపల్లి-రాములు, ఊరంచుతాండ-రత్నమ్మ, వెంకటేశ్వర తాండ-లింబ్య నాయక్, యన్మనగండ్ల-రంజిత్ గౌడ్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా : సర్పంచ్ రాజశేఖర్



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న శేరి వెంకటపూర్ గ్రామ పంచాయతీలో ఉన్న ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చిన ఆదుకుంటానని సర్పంచ్ రాజశేఖర్ తెలిపారు. సోమవారం నూతనంగా సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు బాధ్యతలు చేపట్టారు. అనంతరం సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, గ్రామ పెద్దలు సాయి రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, డీలర్ బాల కిష్టయ్య, రవి, కృష్ణయ్య, వెంకట్ రాములు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన కొత్త సర్పంచ్‌లు





**జడ్చర్ల సూర్య న్యూస్:** స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు ఆయా గ్రామాల్లో నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. సోమవారం జడ్చర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సర్పంచులు గా ప్రత్యేక అధికారి చేతులమీదుగా ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. మండలంలోని చిన్న పల్లి గ్రామ సర్పంచిగా విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ గా శ్రీనివాసులు, ఆయా గ్రామాలలో సర్పంచ్ తో పాటు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లుగా ఎన్నికైన నూతన సభ్యులందరూ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.

## పదవి ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు







**పదర. సూర్యాన్యూస్:** మండలకేంద్రంలో పరిధిలోని గ్రామపంచాయతీలలో సోమవారం నాడు నూతన సర్పంచులు. ఉప సర్పంచులు. వార్డు సభ్యులు. పదవి ప్రమాణ స్వీకారం చేశారు. అంతకంటే ముందు తొలి సమావేశం నిర్వహించి కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టారు. పదర గ్రామపంచాయతీ సర్పంచిగా రాయ ఎల్లమ్మ. వార్డు సభ్యులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. జ్యోతి నాయక్ తండ సర్పంచిగా సాయిబాబా. వంకేశ్వరం సర్పంచిగా బొమ్మనపల్లి మౌనిక. చిట్లంకుంట సర్పంచ్‌గా ఇస్లావత్ మునిలాల్. చెన్నంపల్లి సర్పంచిగా పద్మ. ఉడిమిళ్ళ సర్పంచుగా అమవత్ భాస్కర్. మారడుగు సర్పంచిగా దేశవత్ హనుమ. ఇప్పలపల్లి సర్పంచిగా రాత్లావత్ గేమనాయక్ గానుగపెంట సర్పంచిగా కమల. మద్దిమడుగు సర్పంచిగా అంజయ్య. ఆయా గ్రామ పంచాయతీల ఉప సర్పంచులు వార్డు సభ్యులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. పదర గ్రామపంచాయతీలో ఎంపీడీవో వెంకటయ్య సర్పంచ్. ఉప సర్పంచ్. వార్డు సభ్యులతో పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఇప్పలపల్లి గ్రామపంచాయతీలో ఎంపీఈఓ కే. హనుమంతు నాయక్ పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని నూతన సర్పంచులు ప్రజలను కోరారు. పంచాయతీ కార్యదర్శులు. ప్రజా ప్రతినిధులు. అభిమానులు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
23 డిసెంబర్ 2025

## నూతన సర్పంచ్ లను సన్మానించిన మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మిరెడ్డి !వడ్డేపల్లి మం మాజీ వైస్ యంపిపి చంద్రశేఖర్ గౌడ్



**రాజోలి సూర్య న్యూస్:** వడ్డేపల్లి మండలం, తనగల గ్రామ సర్పంచ్‌గా వెంకటేష్ గారు, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను సన్మానించి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వడ్డేపల్లి మండలం జక్కరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఉప్పరి వెంకటేశ్వర్లను మరియు ఉప్ప సర్పంచ్ ని వార్డు సభ్యులను సన్మానించి, ప్రజాప్రతినిధులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి లక్ష్మిరెడ్డి మరియు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, పారదర్శక పాలన అందించాలని నూతన ప్రజాప్రతినిధులకు సూచించారు. గ్రామ సంక్షేమం కోసం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సమన్వయంతో పనిచేసి తనగల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణం స్వీకారం రోజు వీధి లైట్లు ఏర్పాటు - సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని పెదపల్లి గ్రామం లో కొత్తగా ఎన్నికయినా సర్పంచ్ శిరీష సోమవారం వీధిలైట్లు ఏర్పాటు చేశారు. గత కొన్ని నెలల నుండి వీధి లైట్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారనీ సర్పంచ్ ప్రమాణం స్వీకారం రోజునే గ్రామ పెద్దల అందరి సహకారంతో ప్రతి వార్డు వార్డు కు లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. రానున్న కాలంలో కూడా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## తల్లిదండ్రుల ఆశీస్సులతో సర్పంచి పయనం నేను కన్న ఊరు రుణం తీర్చుకుంటాను సర్పంచ్ కుర్వ చెన్నప్ప





**నర్వ సూర్యన్యూస్:** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువ నాయకుడు కుర్వ చెనప్ప తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకొని కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సర్పంచిగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీలకు కొత్త పాలకవర్గాలు సోమవారం నుండి కొలువు తీరాయి. ప్రత్యేక అధికారుల పాలనకు స్థిరపడింది. ఇటీవల నూతనంగానే గెలిచిన స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన సర్పంచ్ కుర్వ చెన్నప్పను, ఉప సర్పంచ్ యాదమ్మ ను, వార్డు మెంబర్ల చేత సోమవారం ప్రత్యేక అధికారి సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. నర్వ మండలం కల్వాల్ గ్రామనికి కు చెందిన కుర్వ చెన్నప్ప చిన్న నాటి నుంచి గ్రామం పై ప్రేమ ఎక్కువ పెంచుకొని, ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. కల్వల్ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన చెన్నప్ప ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్య ఉంది అని, నేను గెలిస్తే త్రాగునీటి సమస్య తీరుస్తానని, బోరు వేయిస్తానని మాట ఇచ్చారు. 17 తారీకు ఎన్నికలలో 613 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన మరుసటి రోజు (18 తారీకు) ఎస్సీ కాలానిలో రెండు బోర్లు వేయించారు. రెండు ఇంచుల నీళ్లు పుష్కలంగా రావడంతో ఆ వాడ ప్రజలు సంతోష వ్యక్తం చేశారు. బిసి వాడ ప్రజలు కొన్ని ఏళ్ల తరబడి స్మశాన వాటికకు స్థలం లేదని ఇబ్బంది పడుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం 30 గుంటల భూమిని 15 లక్షలు కు కొనుగోలు చేసి ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, విద్య వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ పెద్దలు, యువత నుంచి మంచి స్పందన లభిస్తుండగా, ప్రజలు కూడా మార్పు కోసం ఆశాభావంతో భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న సంకల్పంతో, తల్లిదండ్రుల ఆశీస్సులు తనకు బలమని కురువ చెన్నప్ప అన్నారు. అనంతరం నూతన సర్పంచి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు గ్రామ ప్రజలు, యువకులు శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మండలంలో ఘనంగా సర్పంచులు-ఉపసర్పంచుల ప్రమాణ స్వీకారం "ప్రజాసేవే లక్ష్యంగా 'సి ఓ' దృక్పథంతో పాలనకు ప్రతిజ్ఞ...



**శ్రీరంగాపూర్, సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని 8 గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గురువారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాసేవ, పారదర్శక పాలన, అభివృద్ధి లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం 'సి ఓ దృక్పథంతో నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో శ్రీరంగాపూర్ గ్రామం నుంచి సర్పంచ్ ముంత మద్దిలేటి, ఉపసర్పంచ్ కళ్యాణకారి ఖాజా నాగరాల గ్రామం నుంచి సర్పంచ్ గుంటి మహదేవ్, ఉపసర్పంచ్ చారగొండ కురుమూర్తి వెంకటాపురం గ్రామం నుంచి సర్పంచ్ సూరగౌని భారతి, ఉపసర్పంచ్ వీర పోగు సామెల్‌బీ షేర్‌పల్లి గ్రామం నుంచి సర్పంచ్ మేకల వెంకటయ్య, ఉపసర్పంచ్ బంగారు బుచ్చన్న కంబాలపురం గ్రామం నుంచి సర్పంచ్ పర్వత్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ మూడవత్ నార్య నాయక్ తాటిపాముల గ్రామం నుంచి సర్పంచ్ ముంత శిరీష, ఉపసర్పంచ్ గంధం కురుమన్న జానంపేట గ్రామం నుంచి సర్పంచ్ ఈరపోగు బజార్ రాముడు, ఉపసర్పంచ్ సి. నాగరాజ్ నాగసానిపల్లి గ్రామం నుంచి సర్పంచ్ మండగిరి సుజాత, ఉపసర్పంచ్ బోరెల్లి భరత్ బాబు ఉన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ



ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడం, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, విద్య-ఆరోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ...గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయడం, అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పాలన సాగించడం, ప్రతి సమస్యకు పరిష్కారం చూపేలా అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంతో మండలంలో అభివృద్ధి పట్ల నూతన ఉత్సాహం నెలకొంది అని పేర్కొన్నారు.

## మదనాపురం మండలంలో కొత్తగా కొలువుదీరిన కొత్త సర్పంచులు





**మదనాపురం సూర్య:** పల్లెల్లో పరిపాలన లేక రెండున్నర సంవత్సరాలు అయింది. ఇటీవల గెలిచిన గ్రామ సర్పంచులు వార్డు సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారం చేశారు. మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో నూతన సర్పంచ్ గా రసూల్ బి గుడూషా ఉప సర్పంచ్ గుంటం రవి మరియు వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. నమ్ముకున్న నాయకురాలి ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున యువజన సంఘం సభ్యులు గ్రామ పెద్దలు బిఆర్ఎస్ నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సర్పంచ్ రసూల్ బి మాట్లాడుతూ నాకు సర్పంచ్ గాఈ అవకాశం ఇచ్చిన కొన్నూరు ప్రజానీకానికి నేను ఎల్లప్పుడూ కృతజ్ఞతరాలు గా ఉంటానుఅని అన్నారు. గ్రామ సేవ చేయడానికి నాకు అవకాశం ఇచ్చిన నాకోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను గ్రామంలో పెద్దలందరి సహకారంతో పార్టీ నాయకులతో మమేకమై గ్రామ అభివృద్ధి పారిశుద్ధ్యం కానీ, మంచినీళ్ల సరఫరా, వీధి దీపాలు, ఏ సమస్య అయినా సరే నాకు తెలియని విషయాలైనా నా దృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా పనిచేసే పెడతానని అన్నారు. అదేవిధంగా ద్వారక నగర్ గ్రామ సర్పంచ్ గా లక్ష్మీ నాగన్న యాదవ్ వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. నర్సింగాపురం గ్రామ సర్పంచ్ గా ఆంజనేయులు, ఉపసర్పంచ్‌గా పెలివిల్ల వెంకటేష్ యాదవ్ నిల్విడి గ్రామపంచాయతీ సర్పంచ్ గా శివ నాయక్ ఉపసర్పంచ్‌గా రాజేష్ యాదవ్ వార్డు సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేడికొండ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మండలం మేడికొండ గ్రామ నూతన సర్పంచ్‌గా లైజమ్మ, ఉప సర్పంచ్‌గా రాధమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వార్డు సభ్యులతో కలిసి వారు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికైన ప్రజాప్రతినిధులందరూ ఒకేసారి ప్రమాణ స్వీకారం చేసి పాలకవర్గంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లైజమ్మ మాట్లాడుతూ తనను నమ్మి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నెలకొన్న తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ రాధమ్మ మరియు వార్డు సభ్యులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా, పాలకవర్గమంతా ఐక్యంగా ఉండి మేడికొండ గ్రామాన్ని మండలంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## బొడ్రాయి వద్ద మొక్కులు తీర్చుకున్న లింగాల సర్పంచ్



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామదేవతైన బొడ్రాయివద్ద లింగాల మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ గా ఎన్నికైన పూజారి ఈశ్వరమ్మ తన భర్త పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూజారి వెంకటయ్య (బుడ్డయ్య) తో కలిసి సాంప్రదాయరీతిలో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కాంగ్రెస్ మద్దతుతో సర్పంచ్గా విజయం సాధించిన పూజారి ఈశ్వరమ్మ పదవి ప్రమాణ స్వీకరణోత్సవానికి తన భర్త పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య ఆధ్వర్యంలో తమ అనుచరులు, కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాలుస్తూ సోమవారం లింగాల లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించిన సర్పంచ్ ఈశ్వరమ్మ వెంకటయ్య దంపతులు 108 టెంకాయలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ దేవత బొడ్రాయి ఆశీస్సులు ఎల్లవేళ్లలో ఉంటూ గ్రామం సుభీక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయనని అన్నారు. ప్రజాప్రతినిధిగా కాకుండా సేవకురాలిగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ పార్టీలను పక్కన పెట్టి అందరి సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. తనకు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు తో పాటు తన గెలుపుకు దోహదపడిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పరిధిలోని కుర్తిరావులచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం గ్రామ సర్పంచ్ కే. భగవంతుతో పాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్ సభ్యులు గ్రామస్తులు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పటేల్ శ్రీనివాస్ రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి వెంకటరెడ్డి,భాస్కర్ గౌడ్, కిష్టన్న, కరుణాకర్, ధనుంజయ, రాఘవేంద్ర గౌడ్, మహబూబ్ వలి, బుచ్చిరెడ్డి, గణపతిరెడ్డి, కోటి గౌడు,చిన్న బుచ్చన్న, బుడ్డన్న, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన వెంకట్రామ్ రెడ్డి



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో నూతన పంచాయతీ సర్పంచ్ గా గ్రామానికి చెందిన పచ్చర్ల వెంకట్రామ్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి విజయ్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు మరియు పది మంది వార్డు మెంబర్ల తో సహా సర్పంచ గా ప్రమాణస్వీకారం చేశారు.అంతకు ముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, అందరీ సహకారం అవసరమని, సర్పంచ్ గా తనను ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమం లో ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ గోవిందు, మాణిక్య రెడ్డి వర్డ్ మెంబర్లు ఆంజనేయుడు, రత్నమ్మ,మౌలమ్మ, సుభద్రమ్మ, ఆలమ్, పదమ్మ, గోవిందు, శివరాములు, ఇంద్రజ,మాజీ సర్పంచ్ లు అంపన్న, తిమ్మప్ప, దౌలన్న,జిల్లా యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, రాముడు, లక్ష్మన్న, నర్సింహులు, రంగన్న, రంగ రెడ్డి, రంగస్వామి గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల సూర్య న్యూస్ :** సోమవారం గద్వాల నియోజకవర్గంలో దరూర్ మండలం లో నిలహళ్లి, చింత రేవుల, నర్సన్ దొడ్డి,దోర్నాల, డ్యాగా దొడ్డి, కెటి దొడ్డి మండలం లో ఈర్ల బండ లో సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు పాల్గొని శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు ,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్రారెడ్డి, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి,మాజీ కౌన్సిలర్ త్యాగరాజు, బిజెపి నాయకులు నర్సన్ దొడ్డి కృష్ణ రెడ్డి,హన్మంత రాయ, రఘు గౌడ్,తదితరులు ఉన్నారు.

## బిజ్వారం సర్పంచ్ శైలజ రెడ్డి ప్రమాణ స్వీకారం



**మల్దకల్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని బిజ్వారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం గ్రామ సర్పంచ్ వై. శైలజారెడ్డి తో పాటు ఉప సర్పంచ్ చాపల కండ్ల కర్రెన్న, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, గ్రామస్తులు ఆధ్వరంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలజ రెడ్డి మాట్లాడుతూ: గ్రామ ప్రజలందరూ నాపై నమ్మకం పెట్టుకొని సర్పంచ్ గా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, అందరు సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వై. శ్రీనివాసరెడ్డి, గోకారన్న, శ్రీనివాస్ గౌడ్, తెలుగు కృష్ణమూర్తి, వడ్డే గోపాల్, పెద్దింటి రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం
## నూతన సర్పంచులకు ఘనంగా సన్మానం



**నర్వ సూర్య న్యూస్:** గ్రామపంచాయతీలకు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త పాలకవర్గాలు సోమవారం నుండి కొలువు తీరాయి. 22 నెలల సుదీర్ఘ ప్రత్యేక అధికారుల పాలన కు తెరపడింది. ఇటివల్ల నూతనంగా గెలిచిన సర్పంచ్లు వార్డు సభ్యుల చేత సోమవారం ఉదయం ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల కు గ్రామ ప్రజలు యువకులు ఘనంగా శాల్వలతో పూలమాలలతో సన్మానం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ నేటి నుండి మా యొక్క బాధ్యత పెరిగింది అని, గ్రామా అభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా ఉండి, గ్రామ అభివృద్ధి చేసుకుందామని, అందుకు యువకుల మరియు పెద్దలు సహాయ సహకారాలు అవసరమని కోరారు.

## మొగ్ధంపూర్ గ్రామ సర్పంచ్‌గా తిరుమలేష్ ప్రమాణ స్వీకారం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మొగ్ధంపూర్ గ్రామ సర్పంచ్‌గా తిరుమలేష్, ఉప సర్పంచ్‌గా నరేందర్‌తో పాటు వార్డు సభ్యులు అధికారికంగా కొలువుదీరారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుమలేష్ మాట్లాడుతూ, ఈరోజు నుంచి తాను సర్పంచ్‌గా కాకుండా గ్రామ సేవకుడిగా పని చేస్తానని, గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల నాయకులు ఎం. భాస్కర్, కృష్ణయ్య గౌడ్, కురువ ఆశప్ప హాజరయ్యారు. అలాగే మొగ్ధంపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ సుశీలమ్మ, మాజీ ఉప సర్పంచ్ కోట్ల వెంకట్రాములు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలూరు సర్పంచ్ ప్రమాణ స్వీకారం.



**గట్టు సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల నియోజకవర్గం గట్టు మండలం, ఆలూరు గ్రామంలో నూతన సర్పంచ్ ఉలిగేపల్లి నర్సింహులు ఉపసర్పంచ్ వార్డు నెంబర్లు కలిసి సోమవారం ప్రమాణస్వీకారంలో పాల్గొనడం జరిగింది. వారికి ఇచ్చిన ఈ అవకాశాన్ని భవిష్యత్తులో గ్రామానికి మంచి పనులు చేస్తామని హామీ ఇచ్చి సభకు విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి ప్రకటన విడుదల చేశారు. విలేజ్ సెక్రటరీ వారితో ప్రమాణ స్వీకారం చేయించి సర్పంచ్ ఉప సర్పంచ్ ను వాడు నెంబర్లను గ్రామస్తులు శాలువతో సన్మానించడం జరిగింది.

## బిజ్వార్ గ్రామంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకారం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా కొల్లంపల్లి అంజయ్య, ఉప సర్పంచ్‌గా గోవర్ధన్ రెడ్డి, అలాగే నూతన వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గ్రామస్థులు నూతన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి గౌతమ్ ప్రమాణ స్వీకారం చేయించి, శాలువాలు కప్పి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తతెలిపారు ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి దిశగా చర్చ జరిపి, గ్రామంలో విధి లైట్లు ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదం తెలిపారు.

## నూతన గ్రామ పాలకవర్గాల ప్రమాణ స్వీకారం





**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో సోమవారం నూతన పాలకవర్గాలు కొలువు తీరాయి. ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారాలు, పంచాయతీ కార్యదర్శులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు , ఉప సర్పంచులు, వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో ఆయా గ్రామాల పంచాయతీలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తులు తమపై నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటామని, స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతన పాలకవర్గాలను శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామాలలో నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకరాలు

### గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం మరికల్ సర్పంచ్ గోప చెన్నయ్య



**మరికల్ సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తమ గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఉన్న వివిధ గ్రామపంచాయతీ ఆవరణంలో నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచి ఉప వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచి, ఉపసర్పంచి, వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ద్వారా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంతో పాటు, పారదర్శక పాలనను అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచి, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులను శాలువా, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అందరి భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధికి కృషి
## అంబటి పల్లి సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి




**లింగాల, మేజర్ న్యూస్:** పార్టీలకు అతీతంగా అందరు భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అంబటిపల్లి సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుతీరింది. సర్పంచ్ శ్రీవాణి హన్మంత్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్ వార్డు సభ్యుల చేత స్పెషల్ ఆఫీసర్ నిరంజన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీవాణి మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం అందరి సలహాలు తీసుకుంటానని అన్నారు. నాపై, మా కుటుంబం పై నమ్మకం ఉంచి అంబటిపల్లి గ్రామ చరిత్రలోనే అత్యధిక మెజార్టీ 690తో గెలిపించడమే కాకుండా ,12 వార్డులకు గాను 11స్థానాలతో మమ్మల్ని ఆశీర్వదించిన అంబటిపల్లి గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నా రు, వారికి ఏ ఆపద వచ్చినా మేము వెన్నంటే ఉంటామని అన్నారు. వయసులోనే సర్పంచ్ గా ఎన్నిక కావడం అదృష్టంగా భావిస్తున్నానని బాధ్యతలను విస్మరించకుండా అంకిత భావంతో పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య , మాజీ ఎంపీపీ జగపతి రావు , సింగిల్ విండో మాజీ చైర్మన్ జంబుల వెంకట్ రెడ్డి , హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కేటీ తిరుపతయ్య, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** గణిత మేధావిశ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవ సందర్భంగా సోమవారం గణిత దినోత్సవాన్ని మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గణితానికి సంబంధించిన అనేక ప్రదర్శన లు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సువర్ణ, ప్రిన్సిపాల్ ఎం శివ ప్రసాద్, రామకృష్ణ, గోరటి భాస్కర్, అనూష, సునీత తదితరు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాస్టర్లకు దుస్తుల పంపిణీ.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకొని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి బన్నీ దేవి దంపతులు సమకూర్చిన నూతన వస్త్రాలను సోమవారం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాస్టర్లకు పంపిణీ చేశారు. స్థానిక సిబిఎం కాలేజీలోని తేజోమయ స్వస్థత శాల మందిరంలో పాస్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి బన్నీ దేవి దంపతులు సమకూర్చిన నూతన దుస్తులను వందమంది పాస్టర్ల దంపతులకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఈ లోకంలోని ప్రజలందరికీ ప్రేమ ఆప్యాయతను నేర్పించాలని, ఎదుటివారిని ప్రేమించే గుణం మనలో ఉండాలని ప్రతిఒక్కరూ పరమత సహనం పాటించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, నాని యాదవ్, పాస్టర్స్ పాల్ జోసెఫ్ జయరాజు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రి క్రిస్మస్ వేడుకలు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్స్, పారామెడికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ యశోద, వసంతా దేవి, విజయ్, విష్ణు, నర్సింగ్ సూపరిండెంట్ శిరోమణి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ జాయ్ మెర్సి, బాలమణి, సునీత, అనిత సీనియర్ ఫార్మసిస్ట్ మైకేల్ మనోహర్, కావ్య, ల్యాబ్ సిబ్బంది భారతి, రఘు, రహీం, శ్రీకాంత్, డయాలసిస్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం.




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల కేంద్రంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో సోమవారం జాతీయ గణిత( శ్రీ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలు (మ్యాథ్స్ మోడల్స్)తయారు చేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. అదేవిధంగా విద్యార్థులు మైదానంలో సమిష్టిగా కూర్చుని ఎం జె పి 1729 కే కే వై అనే అక్షరాలు సంఖ్యల రూపంలో నిలిచి ప్రత్యేక ఆకృతి సృష్టించారు. ఈ వినూత్న ప్రయత్నం విద్యార్థుల్లో గణితంపై ఉన్న ఆసక్తిని, ఐక్యతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాస్, ఏటీపీ సాయి ప్రసన్న, డిప్యూటీ వార్డెన్ నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## చదువుకు మళ్లీ బాట చూపిన బడిబయటి సర్వే.



**- చిన్నకార్పాముల బాలికకు ఓపెన్ ఇంటర్తో కొత్త ఆశ.**

**- సిఆర్‌పిమురళి, హెచ్ఎం జియావుద్దీన్ ప్రత్యేక చొరవ**

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని పెద్దకర్పాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలో బడిబయటి పిల్లల సర్వేలో భాగంగా చిన్న కారుపాల గ్రామంలో నిర్వహించిన పరిశీలన ఓ బాలిక జీవితానికి కొత్త మలుపు ఇచ్చింది. కాంప్లెక్స్ సీఆర్పీ మురళి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జియావుద్దీన్ సమన్వయంతో బడిబయటి బాలికను గుర్తించి ఆమెను మళ్లీ చదువుల బాట పట్టించారు.పదో తరగతి ఉత్తీర్ణత సాధించినప్పటికీ కుటుంబ పరిస్థితుల కారణంగా చదువును కొనసాగించలేక ఇంటివద్దే ఉండిపోయిన అనుపటి కృష్ణవేణి ప్రస్తుతం గ్రామంలో టైలరింగ్ నేర్చుకుంటూ జీవనోపాధి సాగి స్తోంది. ఆమె పరిస్థితిని తెలుసుకున్న విద్యాశాఖ అధికారులు బాలిక ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు కావలి నారాయణ, భాగ్యమ్మలకు చదువు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. వారి సమ్మతితో బాలికను ఓపెన్ ఇంటర్మీడియట్ హెచ్ఈసి గ్రూప్లో చేర్పించారు. ఇన్నాళ్లు కుట్టు మిషన్తో జీవితాన్ని నడిపించిన కృష్ణవేణి ఇప్పుడు పుస్తకాలతో భవిష్యత్తును మలచుకునే దిశగా అడుగులు వేస్తోంది. చదువు ద్వారా ఉన్నత స్థాయికి చేరవచ్చన్న నమ్మకం ఆమె ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది. బడిబయటి పిల్లలను గుర్తించి చదువులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో సీఆర్పీ మురళి, జిహెచ్ఎం జియావుద్దీన్ మార్గదర్శనంలో కొనసాగుతున్న ఈ కార్యక్రమం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఇలాంటి ప్రయత్నాలతో మరిన్ని బడిబయటి పిల్లల జీవితాల్లో వెలుగు నింపాలని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పుస్తకపఠనంతో సంపూర్ణ జ్ఞానం



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎం.వి.ఎస్ డిగ్రీ కళాశాల వేదికగా 5 శతక పుస్తకాల ఆవిష్కరణ ఏం వి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ కె.పద్మావతి సభాధ్యక్షతన సోమవారం శతక పుస్తకాలను ఆవిష్కరించారు. ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు జెడి-1ప్రొ.ఎడి.ఎస్.ఆర్ రాజేందర్ సింగ్ జె.డి-2ప్రొఫెసర్ పి బాలు భాస్కర్ పాల్గొన్నారు. ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ ,సమాజానికి సాహిత్యం బూస్ట్ వంటిదని చెప్పారు .పద్య రచన పై అభిరుచి గల గోవర్ధన్ ఇప్పటి వరకు 9 శతకాలు రచించడం ఇతని కి పద్యరచనపై గల అభిలాష ను వ్యక్తపరుస్తుంది ఇటువంటి శతకాల సమాజానికి ఎంతో ఉపయుక్తం అనికొనియాడారు .ఇతను అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ పద్య కవిగా గుర్తింపు పొందడం చాలా గర్వకారణమని కొనియాడారు .ఇలాంటి రచనలను మునుముందు ఇలాగే కొనసాగించాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ,పద్యం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. పద్య విద్యలో ప్రావీణ్యత సాధించి ఎందరెందరినో ప్రోత్సహిస్తూ పద్యానికి పట్టంకడుతున్న వెలుదండడ సత్యనారాయణ తనకు పద్యగురువుఅని కృతి కర్త గోవిందు గోవర్ధన్ తెలియజేశారు .ద్రవ్యదాత కర్నాటి తిరుపతయ్య, ఉదార స్వభావాన్ని కొనియాడారు .ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు .సాహిత్యాభిమానులు,కవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అందరూ కృతి కర్త గోవిందు గోవర్ధన్ కృషిని ప్రశంసించారు. ఆవిష్కరించిన శతకాలు 1.బిజినపల్లి వేంకటేశ శతకము 2.పద్యోపహారము 3ఈరా శతకము 4.కంద మకరందాలు 5.వాణీ త్రిశతి ఈ శతకాలు దేవుని పేరు పై ఉంటాయి కాని అందులో ఉండే అంశాలు సమకాలీన సామాజికంగా అంశాలే ఉంటాయి అన్నారు.

## పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు - జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ మండలంలోని ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినిలకు నిర్వహించిన కంటి పరీక్షా శిబిరాన్ని డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కె.రవికుమార్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని 332 ఉన్నత పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న మొత్తం 53,504 మంది విద్యార్థులందరికీ 2026 ఫిబ్రవరి లోపు కంటి పరీక్షలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ “సర్వేంద్రియానం నయనం ప్రధానం” అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దృష్టిలోపాలు ఉంటే వారి చదువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశమున్నందున, కంటి శిబిరాల సమయంలో తమ సమస్యలను వైద్యుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కంటి ఆరోగ్యం మెరుగుపడాలంటే విటమిన్%-%ఏ అధికంగా ఉండే పాలకూర, మునగాకు, కరివేపాకు వంటి ఆకుకూరలు, క్యారెట్తో పాటు పండ్లు ఆహారంలో భాగంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆటల సమయంలో జాగ్రత్తలు పాటించాలని, పదునైన వస్తువులు కంటికి తగలకుండా చూసుకోవాలని, కంటిలో ఏదైనా పడిన వెంటనే నలపకుండా వైద్య సహాయం పొందాలని సూచించారు. దృష్టిలోపాలు గుర్తించిన విద్యార్థులకు మార్చి నెలలో ఉచితంగా కళ్లద్దాలు సరఫరా చేయనున్నట్లు డి.ఎం.హెచ్.ఓ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవనీత, ఆర్.బి.ఎస్.కె వైద్యులు డాక్టర్ అభిషేక్, డాక్టర్ మహతి, నేత్రాధికారులు వెంకటస్వామి, కొత్త బాలాజీ, బావండ్ల వెంకటేష్, ఫార్మసీ అధికారి వినోద్, ఏ.ఎన్.ఎం సౌమ్య, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందజేసిన బాల్యమిత్రులు



**రాజోలి సూర్య న్యూస్ :** అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి స్నేహం అనే మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు. సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. రాజోలి మండల కేంద్రానికి చెందిన రామాంజనేయులు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 1995-96 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ మరణించిన మిత్రుడి కుటుంబానికి స్నేహితులు కలిసి ఆర్థిక సహాయం చేయడం అనేది నిజమైన స్నేహానికి నిదర్శనం, దీనివల్ల కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలవడంతో పాటు, భవిష్యత్తు అవసరాలకు కొంత తోడ్పాటు లభిస్తుందిబీ పూర్వ విద్యార్థుల బృందాలు, చిన్ననాటి స్నేహితులు ఇలాంటి సందర్భాలలో కలిసి విరాళంగా ఇచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు, సుమారు రూ.1,00,000/- సేకరించిన నగదును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి -జిల్లా కలెక్టర్కు వినతిపత్రం




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పది నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, ఈఎస్ఐ%-%పీఎఫ్ అమలు చేయాలని, కనీస వేతనాలు మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ, సుమారు 60 మంది కార్మికులు గత పది నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్డర్ కాపీల ప్రకారం రూ.21,500 వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.13,450 మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ స్కూల్లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో మాస్టర్ మైండ్ పాఠశాలలో ప్రతి ఏటా డిసెంబర్ 22 న నిర్వహించే జాతీయ గణిత దినోత్సవం వేడుకలను కరస్పాండెంట్ ఈర్లదిన్నె లావణ్య. డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈర్లదిన్నె రంగారెడ్డి మాట్లాడుతూ గణిత మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను సోమవారం విద్యార్థులందరూ రామానుజన్ నంబర్ 1729 ఆకారంలో కూర్చుని ఆయనకు ఘన నివాళి అర్పించారు. గణితంలో ప్లెడ్జ్, గణిత ముగ్గులు ,గణిత శాస్త్రవేత్తల రూపంలో అనేకమంది చిన్నారుల ప్రదర్శనలు ,రకరకాల గణిత ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు.విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు.




**కోస్గి సూర్య న్యూస్:** గణిత శాస్త్రంలో అసమాన ప్రతిభ కనబరిచిన రామానుజన్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సిద్రాములు అన్నారు.సోమవారం జాతీయ గణిత దినోత్సవంను పురస్కరించుకొని కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం,రంగోలి క్విజ్ పోటీలు కొనసాగాయి. గణిత గుర్తులు, సూత్రాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులు వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భీమయ్య, మల్లేశం, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ రాష్ట్ర విస్తృత సమావేశాల పోస్టర్ విడుదల.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** ఉపాధ్యాయుల హక్కుల సాధన, విద్యా రంగ పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల పోస్టర్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దకారుపాములలో సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జియావుద్దీన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధి కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగ హక్కుల సాధనకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలనే ఉద్దేశంతోనే ఈ నెల 28, 29 తేదీలలో జనగామలో రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో ఉపాధ్యాయ లోకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్, లక్ష్మీపతి, ఆంజనేయులు, రాజు, పరమేశ్వర్, మోతిరామ్, పురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ.



**పదర. సూర్యన్యూస్:** మండలపరిధిలోని వంకేశ్వరం గ్రామంలో సోమవారం నాడు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కానిస్టేబుల్ ఎడ్ల ప్రభాకర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. చదువుకు పేదరికం అడ్డు కాదని చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని ఆయన సూచించారు. చదువుతోనే పేదరికంతోపాటు. సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోతాయని ఆయన అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం సంపూర్ణ అక్షరాస్యత కోసం. విద్య కోసం నిరంతరం కృషి చేస్తూ సహకరిస్తుందని ఆయన అన్నారు. త్వరలో జరిగే గురుకుల పాఠశాల పరీక్షలకు మంచిగా చదువుకొని అందరూ సీట్లు సాధించాలని ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సుల్తాన్. ఆంజనేయులు. కిషోర్. అనంత రాములు. హుస్సేన్. రజనీకాంత్. రాజు. విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పాలెం డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం మరియు వర్క్ షాప్

**గణితం లోని ఘనతను ప్రపంచానికి తెలిపిన ఘనుడు రామానుజన్**

**గణిత వారోత్సవాల కన్వీనర్,వర్క్ షాప్ చైర్మన్, ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు**



**బిజినపల్లి సూర్య న్యూస్ :** మండలం పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ స్వయంప్రతిపత్తి కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా గణితశాస్త్ర అధ్యాపకులు ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ఆద్వర్యంలో ఈనెల15 నుండి 21 వరకు కళాశాలలో గణిత దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు.ఈ వారోత్సవాల సందర్భంగా మెంటల్ ఎబిలిటీ టెస్ట్, పోస్టర్ ప్రజెంటేషన్, గణిత శాస్త్రం పై ఉపన్యాస పోటీలు,గణిత శాస్త్ర రంగోలి, గణిత శాస్త్ర స్కాలర్ షిప్ టెస్టు, గ్రూప్ డిస్కషన్ పోటీలు నిర్వహించారు.సోమవారం ముగింపు కార్యక్రమాన్ని చపట్టారు.ఈ సందర్భంగా వర్క్ షాప్ నిర్వహించారు.ప్రొజెక్టర్ ద్వారా రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన కృషిని వివరించారు.ఈ సందర్భంగా వారోత్సవాల కన్వీనర్,వర్క్ షాప్ చైర్మన్, ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమకు ఇష్టమైన రంగాలలో ఏకాగ్రతతో కృషి చేసి జ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు.గణితం లోని ఘనతను ప్రపంచానికి తెలిపిన ఘనుడు రామానుజన్ అని కొనియాడారు.రామానుజన్ జీవితంలోని ముఖ్య సంఘటనలను,గణితంలో ఆయన ఆవిష్కరణల ద్వారా భారతీయ కీర్తిని పెంచిన తీరును వివరించారు.ఈ సందర్భంగా ఆర్యభట్టు, భాస్కరాచార్య, బ్రహ్మగుప్త, వంటి గణిత మేధావులను విద్యార్థులకు గుర్తుచేశారు.ప్రపంచంలో గొప్ప మేధావుల గురించి మాట్లాడుకోవాలన్నప్పుడు మనదేశం నుండి తప్పనిసరిగా శ్రీనివాసన్ రామానుజన్ గురించి చెప్పుకోవాలని అన్నారు.గొప్ప మేధావులకు ఈక్వేషన్ కనిపెట్టడానికి సంవత్సరాల సమయం పడితే రామానుజన్ ఒక్కరోజులోనే ఈక్వేషన్ కనిపెట్టారని తెలిపారు.కార్యక్రమ అనంతరం వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులతో పాటు గణితం స్కాలర్ షిప్ టెస్టులో అధిక మార్కులు సాధించిన విద్యార్థికి 2,500 రూపాయలు నగదు బహుమతి అందజేశారు.అదే విధంగా వర్క్ షాప్ కు హాజరైన 92 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు నాగరాజు, శివ, రాధ కుమారి, స్వప్న,నాగలింగం, వెంకటేష్, రమేష్, ప్రవళిత, మనోజ్, యాదగిరి, ప్రకాష్,రాములు, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ కవిత, జూనియర్ అసిస్టెంట్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పీ యూ విద్యార్థిని తస్లిమ్ సుల్తానా కు పీహెచ్డీ అవార్డు



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో మైక్రోబయాలజీ విభాగంలో ప్రొఫెసర్ పిండి పవన్ కుమార్ పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ హోస్ట్ స్పెషఫిక్ పీజీపీఆర్ మరియు ఏ ఎం ఫంగి ఫర్ గాసిపియం హెర్బషియం అనే అంశంపై పరిశోధక విద్యార్థిని తస్లిమ్ సుల్తానా పీహెచ్డీ వైవా -వోస్ ఎదుర్కొని ప్రొఫెసర్ అర్చన గిరి, జె ఎన్ టీ యూ ఎచ్ ఆధ్వర్యంలో తీసిస్ సమర్పించారు. తస్లీమ్ సుల్తానా మహబూబ్నగర్ వాస్తవ్యులు. తల్లిదండ్రులు నసీం సుల్తానా ఇబ్రహీం.(రిటైర్డ్ ఎస్ ఐ) ఒకటి నుంచి పది వరకు పోలీస్ లేన్ స్కూల్లో, ఇంటర్మీడియట్ గవర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కాలేజీలో,డిగ్రీ ఎంవిఎస్ గవర్నమెంట్ లో పూర్తి చేశారు.పీజీ పాలమూరు యూనివర్సిటీలో పూర్తి చేశారు. 2021లో సెట్ ద్వారా పియూలో పీహెచ్డీ అడ్మిషన్ పొందారు.అచీవ్మెంట్స్ పాలమూరు యూనివర్సిటీలో మైక్రో బయాలజీ విభాగం యందు యూనివర్సిటీ టాపర్ గా నిలిచి మొట్టమొదటి గోల్డ్ మెడల్ సాధించిన తస్లిం సుల్తానా.ప్రస్తుతం మైనార్టీ గురుకుల కళాశాల లో పిజిటి టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె చేసిన పరిశోధన ఫలితాలు ఒక పేటెంట్ తో పాటు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పండే పత్తి పంటలు అధిక దిగుబడులు రావడానికి కృత్రిమ ఎరువులకు బదులుగా సహజసిద్ధంగా చేసిన బ్యాక్టీరియా మరియు శిలీంద్రాల మిశ్రమాలను ఉపయోగించి తయారుచేసిన ఎరువులు అధిక దిగుబడినిస్తాయని, తద్వారా రైతు లకు పెట్టుబడి తగ్గి, దిగుబడి అధికంగా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు ,పరీక్షల నియంత్రణ అధికారి డా కె ప్రవీణ ,విభాగాధిపతి ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ కిషోర్ ,డాక్టర్ శాంతి ప్రియ ,డాక్టర్ మృదుల ,డా శ్రీదేవి ,రీసెర్చ్ స్కాలర్స్ మరియు కుటుంబ సభ్యులు తస్లిమ్ సుల్తానా ను అభినందించారు.

## కర్పూరి ఠాకూర్ ఆశయాలను కొనసాగిద్దాం.

**బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు**



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** భారతరత్న ,బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజును పురస్కరించుకొని ప్రెస్ క్లబ్ మహబూబ్ నగర్ లో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ ఎంబీసీ ఆత్మగౌరవ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ భారతదేశంలో రిజర్వేషన్లకుఆధ్యునిగా బీహార్ రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడి సృష్టించిన కర్పూరి ఠాకూర్ ఒకవైపు అగ్రవర్ణాలు మరో వైపు బీసీల్లోని కొన్ని పెత్తందారి కులాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడన్నారు.. కర్పూరి ఠాకూర్ ఆశయాలను నెరవేర్చాలని, ఆయన అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారం సాధించుకోవాలని,రెండుసార్లు బీహార్ ముఖ్యమంత్రిగా పని చేసిన ఆయన సామాన్య జీతం అందరికీ ఆదర్శం అన్నారు. విశ్రాంత డిఇఓ విజయకుమార్ మాట్లాడుతూ ,కర్పూరి ఠాకూర్ రూపొందించిన రిజర్వేషన్ల విధానమే కర్పూరి ఠాగూర్ ఫార్ములాగా ప్రసిద్ధి చెందిందని, ఆనాడే 26 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడని తదుపరి కాలంలో మండల కమిషన్ కు నమూనాగా కూడా అదే నిలిచిందన్నారు. కుల సంఘ పెద్దలు మాట్లాడుతూ ,బడుగు వర్గాల గుండెచప్పుడుగా భారతీయ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన కర్పూరి ఠాగూర్ ను జన నాయక్ గా కీర్తించడమే కాకుండా భారత ప్రభుత్వం భారతరత్నతో గౌరవించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ బెక్కం జనార్ధన్ ,బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ నాయకులు కోరమోని వెంకటయ్య, రవి ముదిరాజ్ , వెంకటస్వామి, సత్యశిల సాగర్,బీసీ సమాజ్ బాధ్యులు శ్రీనివాస్ సాగర్, పాలమూరు వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు,దుర్గేష్ బీసీ సంఘాల నాయకులు బుగ్గన్న, డీకే నాయి, అశ్విని సత్యం, ఫకీర్ జహంగీర్ భాషా,బాలరాజు, నరసింహులు, మల్లేష్, వెంకట్రాములు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**జడ్చర్ల సూర్య న్యూస్:-** భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం జడ్చర్ల మండలంలోని గంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతప్ప గణిత ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి , కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, పాటల పోటీలు, రంగవల్లు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ జీవితం ఎంతో మందికి ఆదర్శమని విద్యార్థులు ఇలాంటి మేధావులు ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జరీనా బేగం, కవిత ,మల్ల స్వామి, మధుసూదన్ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
23 డిసెంబర్ 2025

## చిరస్మరణీయుడు శ్రీనివాస రామానుజన్ ఎంఈఓ సురేష్

**మల్దకల్ సూర్య న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు సోమవారం జాతీయ గణిత దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం అయినది. జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన గణిత మేళాను మండల విద్యాధికారి జి సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త కృషి అభినందనీయమని, శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషి విశేషమైనదని, రామానుజన్ చిరస్మరణీయుడని తెలిపారు. విద్యార్థులు గణిత శాస్త్రవేత్త రామానుజన్ లాంటి గొప్ప మేధావులను ఆదర్శంగా తీసుకొని తమ చదువులను కొనసాగించాలని కోరారు. ఆర్య భట్ట, భాస్కరాచార్య లాంటి గణిత శాస్త్రజ్ఞులు చేసిన కృషిని విద్యార్థులకు తెలియపరిచారు. గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాకారం చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. వివిధ గణిత ఎగ్జిబిట్లను ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శుభ, భాస్కర్, జాకీర్ హుస్సేన్, వరలక్ష్మి,సుజాత, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## భూంపురం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**ఐజ సూర్య న్యూస్ :** ఐజ మండల పరిధిలోని భూంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో గణిత శాస్త్రం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో పాఠశాల వేదికగా పలు వైవిధ్యభరితమైన పోటీలు నిర్వహించారు. గణిత సూత్రాల ప్రాముఖ్యతను చాటిచెప్పే పాటలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే గణిత శాస్త్ర విశిష్టతపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల తరపున బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్-ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం. భీమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గారు గణిత శాస్త్రానికి చేసిన అసమాన సేవలను కొనియాడారు. విద్యార్థులు తార్కికఆలోచనా శక్తిని, గణిత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. నిత్య జీవితంలో గణితం ఒక భాగమని, పట్టుదలతో చదివితే ఈ సబ్జెక్టులో అద్భుతాలు సృష్టించవచ్చని గణిత ఉపాధ్యాయులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల్లో గణిత ఉపాధ్యాయులు రవిప్రకాష్ రెడ్డి, ఉపాధ్యాయులు మొహమ్మద్ రఫీ, కె. రాజగోపాల్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జి. వెంకటస్వామి సేవలకు జోగులాంబ గద్వాల జిల్లా పోలీసుల ఘన నివాళి

**గద్వాల్ సూర్య న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి స్వర్గీయ జి. వెంకటస్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. స్వర్గీయ జి. వెంకటస్వామి, కేంద్ర మాజీ మంత్రి వర్ధంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో, జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, జి. వెంకటస్వామి ప్రజాసేవనే జీవిత లక్ష్యంగా చేసుకొని కార్మిక వర్గాలు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందించారని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఆయన చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాల్లో మార్పుకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. ప్రజల కోసం అంకితభావంతో పని చేసిన నాయకుల సేవలను స్మరించుకోవడం ద్వారా వారి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడిపై ఉందని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె శంకర్, ఎ.ఆర్. డిఎస్పీ నరేందర్ రావు, ఎ.ఓ. బి. సతీష్ కుమార్, గద్వాల, అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు టంగుటూరి శ్రీను, రవి బాబు, ఆర్.ఐ. వెంకటేష్, ఐట్ సెల్ ఎస్సై సుకూర్,డి.సి.ఆర్.బి. ఎస్సై స్వాతి, భరోసా సెంటర్ ఎస్సీ తారక, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది

### - ఎమ్మెల్సీ కే దామోదర్ రెడ్డి - ఘనంగా వీడ్కోలు సమావేశం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి సంఘ చైర్మన్ సభ్యులు చేసిన కృషి మరువలేనిదని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ,గౌరవ అతిథులుగా జిల్లా సహకార అధికారి (డీసీఓ) రఘునాథన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, సంఘ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన పీఏసీఎస్ చైర్మన్ ధ్యాసాని భాస్కర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే డీసీఓ రఘునాథన్ మాట్లాడుతూ, సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన చైర్మన్, కార్యవర్గ సభ్యులు, సీఈఓ, సిబ్బంది మరియు రైతులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులకు జ్ఞాపికలుగా మెమొంటోలు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ శ్రీ ధ్యాసాని భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఒక్క సెంటర్‌తో ప్రారంభమైన తన ప్రయాణం ఈ స్థాయిలో అభివృద్ధి చేయడానికి తాను చేసిన కృషి, శ్రమ గురించి వివరించారు. తనకు సహకరించిన కార్యవర్గ సభ్యులు, సీఈఓ, సిబ్బంది మరియు రైతులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం కార్యవర్గ సభ్యులు,సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 25న అయిజలో భారీ రక్తదాన శిబిరం

### - అటల్ జీ జయంతి సందర్భంగా మానవ సేవకు పిలుపు: బీజేపీ నాయకులు



**ఐజ సూర్య న్యూస్ :** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని ఈనెల 25న (గురువారం) అయిజ పట్టణంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం అయిజలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. అయిజ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గురువారం ఉదయం 9 గంటలకు ఈ శిబిరం ప్రారంభమవుతుందని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి హాజరవుతారని వివరించారు. "మానవ సేవే మాధవ సేవ" అన్న అటల్ జీ ఆశయాలకు అనుగుణంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని రామచంద్రారెడ్డి అన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగిస్తూ.. 18 నుండి 60 ఏళ్ల వయస్సు ఉండి, 45 కిలోల కంటే ఎక్కువ బరువున్న ఆరోగ్యవంతులు ఎవరైనా రక్తాన్ని దానం చేయవచ్చని సూచించారు. రక్తదానం వల్ల శరీరానికి ఎటువంటి హాని కలగదని, పైగా కొత్త రక్తం పుట్టి ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన వివరించారు. అయిజ పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ముఖ్యంగా యువత, సామాజిక సేవాభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్సేనరావు, పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, రవి గౌడ్, లక్ష్మణాచారి, ఖుషి, ఓబులేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయిజ మున్సిపాలిటీలో వార్డుల సంఖ్యను పెంచాలి : బీజేపీ డిమాండ్



**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీలో పెరిగిన జనాభాకు అనుగుణంగా వార్డుల సంఖ్యను పెంచాలని, అలాగే ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమీకృత మార్కెట్‌ను వెంటనే ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, బి.నర్సింగ్ రావులను బీజేపీ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రజల ఇబ్బందులే అజెండాగా ఈ సందర్భంగా కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ అయిజ పట్టణం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, అందుకు తగ్గట్టుగా పరిపాలనా సౌకర్యాలు మెరుగుపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతమున్న వార్డుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల పారిశుధ్యం, ప్రజాసేవల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని, వెంటనే వార్డుల పునర్విభజన చేపట్టి సంఖ్యను పెంచాలని కోరారు. పట్టణంలోని ప్రధాన కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక, సిసి రోడ్లు నిర్మించక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గతంలోనే నిర్మాణం పూర్తయిన సమీకృత మార్కెట్ నేటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం శోచనీయమన్నారు. ఇది అందుబాటులోకి వస్తే చిరు వ్యాపారులకు ఉపాధి దొరకడమే కాకుండా, ప్రజలకు ఒకే చోట అన్ని వస్తువులు లభిస్తాయని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిని విస్మరించకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బెల్లంకొండ నాగరాజు, ఖుషి, ఓబులేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి కృషి చేస్తాం

### - క్రమశిక్షణతోనే విజయం
### - ప్రతి రోజు సాధన చేయాలి
### - తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ టి -20 క్రికెట్ లీగ్ లో మంత్రులు





**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రులు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎం డి సి ఏ మైదానంలో ఏర్పాటుచేసిన కాకా వెంకట్ స్వామి మెమోరియల్ తెలంగాణ ఇంటర్ డిస్టిక్ టి20 క్రికెట్ లీగ్ లో వారు పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ముందుగా క్రీడల పథకాన్ని ఆవిష్కరించిన అనంతరం క్రీడాకారులను కలిసి అభినందించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, విశాఖ ఇండస్ట్రీస్ తరపున యువతను ప్రోత్సహిస్తూ మహనీయుడు కాక వెంకటస్వామి జ్ఞాపకార్థం క్రీడలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రికెట్ క్రీడల్లో తెలంగాణ ఛాంపియన్స్ షిప్ గా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి క్రీడా పాలసీ ఏర్పాటు చేసి క్రీడల అభివృద్ధి కోసం 800 కోట్లు కేటాయించారని మరో 1500 కోట్ల తో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేయనున్నామన్నారు. మహబూబ్నగర్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్ కు అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రావీణ్యత కలిగిన క్రీడాకారులను గుర్తించి శిక్షణ ఇవ్వాలని దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా ప్రోత్సహించాలని క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు అందుకు కృషి చేయాలని సూచించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో క్రీడా స్థలాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి గడ్డం వినోద్, బీసీసీఐ మాజీ అధ్యక్షులు శివ లాల్ యాదవ్, తెలంగాణ క్రీడ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల కొత్వాల్, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మల్లు నరసింహారెడ్డి బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, హెచ్‌సీఏ అధ్యక్షులు బసవరాజ్ ,స్పోర్ట్స్ చైర్మన్ రెడ్డి, ఎం డి సి ఏ ప్రతినిధులు మనోహర్ రెడ్డి, సురేష్,రాజశేఖర్ వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు కోచులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఐజ సూర్య న్యూస్ :** రాజ్యాంగం కల్పించిన హక్కులతో మహిళలు రాజకీయాల్లో రాణించి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఐజ మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయా గ్రామాలకు వెళ్లి నూతన పాలకవర్గాలను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో పులికల్ సర్పంచ్ మాణిక్యమ్మ మేడికొండ సర్పంచ్ లైజమ్మ , సర్పంచ్ మహేశ్వరమ్మ వీరితో పాటు ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులను నాయకులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే మహిళలకు రాజ్యాధికారం దక్కిందని గుర్తు చేశారు. మహిళా ప్రతినిధులు తమకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, గ్రామంలోని అందరినీ కలుపుకొని పోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడాలని, గ్రామ వికాసానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న తాండ్రపాడు మాజీ ఉపసర్పంచ్ మహేష్ నాయుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు పులికల్ ప్రభాకర్, ఐజ ఆంజనేయులు, ఎస్పీ హనుమంతు, మీడియా ప్రతినిధులు శేఖర్ బాబు, కొత్తపల్లి జమ్మన్న, ఐజ భీమన్న, ఐజ అశోక్, మేడికొండ ప్రశాంత్, మేడికొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్వలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం ప్రధానోపాధ్యాయురాలు సునీత



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ,రామానుజన్ గణితంలో చేసిన అద్భుతమైన పరిశోధనలు, సంఖ్యా సిద్ధాంతంలో ఆయన అందించిన సేవలు మరియు ఆయనకు లభించిన ప్రపంచవ్యాప్త గుర్తింపు గురించి విద్యార్థులకు వివరించి, ఆయన జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. గణిత ఉపాధ్యాయులు మల్లేష్ మాట్లాడుతూ,గణితం కేవలం పాఠ్యాంశమే కాకుండా ఆలోచనా శక్తిని, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని పెంపొందించే శాస్త్రమని వివరించారు. రామానుజన్ గారు ఎలాంటి సౌకర్యాలు లేకుండానే స్వయంకృషితో ప్రపంచ స్థాయి గణితవేత్తగా ఎదిగారని అన్నారు.ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గణితమంటే భయపడకుండా, ఆసక్తితో అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత,సీనియర్ ఉపాధ్యాయులు మధుసూదన్, మన్యం, గణిత ఉపాధ్యాయులు మల్లేష్,అబ్దుల్ సలీం,శ్రీశైలం, సురేష్, విజయ్ కుమార్ మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహణ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని మొగ్దుంపూర్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివరాజ్ మాట్లాడుతూ, మహానుభావ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ గణిత రంగానికి చేసిన విశిష్ట సేవలను విద్యార్థులకు వివరించారు. అలాగే రామానుజన్‌కు ప్రసిద్ధిగాంచిన 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజేస్తూ, గణిత శాస్త్రంలో ఆయన చేసిన కృషిని సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివరాజ్‌తో పాటు ఉపాధ్యాయులు మహేష్, నర్మద, అపర్ణప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే విధంగా బాల వైజ్ఞానిక ప్రదర్శన



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక 2025- 26 'శ్రీనివాస్ రామానుజన్' జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రజలకు ఉపయోగపడే విధంగా అవసరాలను గుర్తించి వాటిని ఆవిష్కరణలు చేయాలని సూచించారు.అభివృద్ధి చెందిన భారతదేశం %-% స్వయం సమృద్ధి భారతదేశం అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన భవిష్యత్ భారత నిర్మాణానికి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు.జిల్లాలో ఈసారి ప్రదర్శనలో 200కి పైగా ప్రయోగాలు తీసుకువచ్చిన ప్రతి విద్యార్థి విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. చిన్న ఇన్నోవేషన్ల కూడా ప్రపంచస్థాయిలో ప్రభావం చూపగలవని,ప్రతి ఒక్కరు తమ ప్రయత్నాలను ప్రజలకు నిజమైన ఉపయోగం కలిగేలా చేయాలని అన్నారు.జిల్లాస్థాయిలో నిర్వహించిన ప్రదర్శన కోసం కృషిచేసిన ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లక్ష్మి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ గౌడ్,జిల్లా సైన్స్ అధికారి భాస్కర్ పాపన్న,పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక దేవి, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు సుదర్శన్, సంగాల నర్సింహులు, ధర్మ నాయుడు మోబిన్ అన్వర్, జయరాములు పరశురాముడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈ నెల 21న మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ పోటీలను నిర్వహించి, క్రీడా ప్రతిభను చాటిన బాల బాలికలను 12 మంది, బాలురను 24 మంది బాలికలను రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపిక చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు , మహబూబ్ నగర్ సీనియర్ అడ్వకేట్ ఎ. ఆడమ్స్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం మెడల్స్ అందజేసి అభినందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడలలో రాణించాలని, జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావాలని, క్రీడాకారులకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాల బాలికలు ఈనెల 24 నుండి 26 వరకు వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. షూటింగ్ బాల్ జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న స్రవంతి, శ్రీజ, కీర్తిని, దివ్య, ప్రవీణలను ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాల బాలికలను ఆయా పాఠశాలల పీడీలు, పీఈటీలు రజిని, రమ్య, అవంతి ,అనిత, ఝాన్సీ, వెంకటేష్ అభినందించారు.

## గొర్రెలు, మేకలలో ఉచితంగా నట్టల నివారణ

**మాగనూర్ సూర్య న్యూస్ :** జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ద్వారా ఉచితంగా నట్టల నివారణ కార్యక్రమం తేదీ:22 నుండి 31.12.2025 వరకు నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాదికారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలాల వారిగా సిబ్బంది బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపడతారు. కావున గొర్రెల మేకల పెంపకముదారులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని నట్టల మందులను వారి జీవాలకు త్రాగించుకోవలసిందిగా పశు సంవర్ధక శాఖ తరపున విజ్ఞప్తి చేశారు. నట్టల మందులు త్రాగించడం వలన జీవాలలో ఉన్న అంతర పరాన్న జీవులు నశించి జీవాలు ఆరోగ్యంగా ఉండి బరువు పెరగటంతో పాటు పునరుత్పత్తి సామర్థ్యం కూడా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా జీవులు అంటు వ్యాధుల బారిన పడకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.

## లోక్ అదాలత్‌లో సైబర్ బాధితులకు ఊరట 52 కేసుల్లో 25లక్షల58 వేలు రికవరీ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా వ్యాప్తం గా ఆదివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో సైబర్ నేరాల బాధితులకు గణనీయమైన ఉపశమనం లభించిందనీ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన సైబర్ క్రైమ్ కేసుల్లో మొత్తం 52 కేసులకు సంబంధించి 25లక్షల ,58 వెలు రికవరీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా సైబర్ నేరాల బాధితులకు త్వరిత న్యాయం లభించడం ఎంతో ప్రయోజనకరమని ఎస్పీ తెలిపారు. జిల్లా లోని 12 పోలీసు స్టేషన్ల లో 167 క్రైమ్ కేసులు, 364 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఈ పెట్టీ కేసులు.1513 మొత్తం 2044 కేసులుపరిష్కరించబడ్డాయని వాటికి సుమారు 5 లక్షలు వరకు జరిమానా చెల్లించారనీ ఎస్పీ తెలిపారు.సైబర్ ఫ్రాడ్ జరిగిన వెంటనే, ముఖ్యంగా మొదటి గంటలోనే ఫిర్యాదు చేయడం అత్యంత కీలకం అని ప్రజలకు సూచించా రు.అలా చేస్తే పోయిన మొత్తం డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అలాగే సైబర్ నేరాల విచార ణలో సమర్థవంతంగా పని చేసి బాధితులకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా డి 4సి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు న్యాయ సులభతను కల్పించడమే కాకుండా, సైబర్ నేరాలపై అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**కోస్గి సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఈనెల 24న కోస్గి పట్టణానికి రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, డీఎస్పీ నల్లపు లింగయ్య, కోస్గి సీఐ సైదులు, ఎస్సై లు, రెవెన్యూ అధికారులతో కలిసి పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ వద్ద భద్రత ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కోస్గి పర్యటన సందర్భంగా సీఎం ప్రయాణించే కాన్వాయ్ రూట్, వీఐపీ పార్కింగ్, ప్రజ ప్రతినిధుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్కింగ్, బారికేడింగ్, హెలీప్యాడ్ స్థలం, ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమ వేదిక తదితర ప్రాంతాలను ఎస్పీ దగ్గరుండి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు భద్రత పరమైన సూచనలు చేశారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు పోలీసు అధికారులకు సహకరించి, నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలిపి, భద్రతా నిబంధనలను పాటించాలని ఆయన కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా వుంటూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ వినీత్ తెలిపారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై లు నరేష్, బాలరాజు, విజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ వై. రాజారెడ్డి





**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి గ్రౌండ్ లో క్రిస్టమస్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం మాజీ ఎంపీపీ వై రాజారెడ్డి, నాయకులు రామేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకొని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపాల్ అకుల్



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలపరిధిలోని విద్యార్థులు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2026%-%2027 విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. అకుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశాలు ఎస్సీ, ఎస్టీ, బీసి, జనరల్ కేటగిరీలకు చెందిన విద్యార్థులకు అందుబాటులో ఉండగా, ఇంగ్లీష్ మీడియం విధానంలో బోధన కొనసాగుతుందని పేర్కొన్నారు. దరఖాస్తులను 2025 డిసెంబర్ 21 నుంచి 2026 జనవరి 21 వరకు పూర్తిగా ఆన్లైన్ విధానంలో సమర్పించాల్సిందిగా సూచించారు. గురుకుల పాఠశాలల ప్రవేశాలకు సంబంధించిన ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు విద్యార్థి సంతకం చేసి వివరాలు సమర్పించాల్సిందిగా పేర్కొన్నారు. ఆన్లైన్ దరఖాస్తుల కోసం సమీపంలోని మీసేవ కేంద్రాలను సంప్రదించాలని విజ్ఞప్తిచేశారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్రీడలలో పియు కీర్తిని మొదటి స్థానంలో ఉంచాలి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** సోమవారం ఇండియన్ యూనివర్సిటీ ఆఫ్ అసోసియేషన్ వారు నిర్వహించే సౌత్ ఈస్ట్ జోన్ ఫుట్బాల్ లో పాల్గొనబోయే పాలమూరు విశ్వవిద్యాలయం టీంను పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ అభినందించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ హాజరై ఫుట్బాల్ టీం మంచి ప్రతిభ కనబరిచి పాలమూరు యూనివర్సిటీకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం గత సంవత్సరం పాలమూరు యూనివర్సిటీ ఫుట్ బాల్ టీం మంచి ప్రతిభతో ఫైనల్స్ వరకు చేరిందని గుర్తు చేశారు అలాగే ఈ టోర్నమెంట్ వాక్సిన్ ఒక సీన్ యూనివర్సిటీ సదాశివపేట్ హైదరాబాద్, తెలంగాణలో జనవరి 5 నుండి 11 వరకు 2026 జరుగు టోర్నమెంట్లో పాలమూరు యూనివర్సిటీ టీం పాల్గొంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు గారు, పాలమూరు విశ్వవిద్యాలయం ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు, ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ, భాను కిరణ్, ఫుట్బాల్ కోచ్ లు జై వెంకట్ రాములు, నికేష్ కుమార్ మరియు ఫుట్బాల్ కు సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో అధ్యక్షుడికి డాక్టరేట్



**జడ్చర్ల సూర్య న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు రాజీవ్ రెడ్డికి డాక్టరేట్ రావడంతో పలువురు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్చర్ల టీఎన్జీవో అధ్యక్షుడు తిరుపతయ్య, గర్దావర్ వెంకట్ రాములు రాజీవ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు.

## ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం



**కోయిల్ కొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్య మందిర్ హైస్కూల్లో గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి మాట్లాడుతూ, జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ సందర్భంగా గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు గణిత శాస్త్రం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు గణిత శాస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయురాలు సుహార, కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించండి



**జడ్చర్ల సూర్య న్యూస్:–** మండలంలో ఎదుర్కొంటున్న రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని జడ్చర్ల మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలాది రమేష్ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా జడ్చర్ల తాసిల్దార్ నర్సింగ్ రావు కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని రేషన్ డీలర్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా తమకు వచ్చే కమిషన్లు సకాలంలో రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తద్వారారేషన్ షాపులను సక్రమంగా నిర్వహించుకోలేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అదే కాకుండా మండలంలోని రేషన్ షాపులలో అధికారులు దాడులు చేయడం డీలర్లను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా మానసికంగా రేషన్ డీలర్లు తీవ్ర వొత్తిడికి లోనవుతున్నట్లు తెలిపారు. కావున ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని, డీలర్లకు రావాల్సిన కమిషన్ సకాలంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకులు రామకృష్ణ, నాగరాజు, మహిపాల్ రెడ్డి, అశోక్ కుమార్, బలరాం, పవన్, యాదయ్య ,మహమ్మద్ దల్కాజా తదితరులు పాల్గొన్నారు.

## ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాతృమూర్తి లక్ష్మి నర్సమ్మ ఘన నివాళి





**పాలమూరు సూర్య న్యూస్:** అనారోగ్యంతో మరణించిన ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాతృమూర్తి లక్ష్మీనరసమ్మకు ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ , లైబ్రరీ, మార్కెట్ కమిటీ చైర్మన్లతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. సోమవారం లక్ష్మి నర్సమ్మ అంతిమయాత్ర సందర్భంగా పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ, నాయకులు రియాజ్, ప్రవీణ్ కుమార్, వర్దరవి, ఫైసల్ పాల్గొన్నారు.

## ఘనితంతో విద్యార్థికి ఉజ్వలభవిష్యత్తు - వీసీ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** సోమవారం గణిత విభాగం పాలమూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో రామానుజన్ 138వ జయంతి సందర్భంగా వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజ్ పాలమూరు యూనివర్సిటీ అతిథిగా డాక్టర్ ఎం కృష్ణయ్య వైస్ ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజ్ హాజరయ్యారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ,గణితం అనేది నిజజీవితంలో చాలా ఉపయోగపడుతుంది అదేవిధంగా గణితం అన్ని సబ్జెక్టులలో ఇమిడి ఉంటుందని మరియు గణితం పై పట్టు సాధిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చని మంచి బంగారు భవిష్యత్తు కూడా ఉంటుందని తెలియజేశారు . వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ,గణితానికి శ్రీనివాస రామానుజన్ సేవలు ఎంతో ఉన్నతమైనవని వారిని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని తెలియజేశారు . గణిత విభాగం అధిపతి డాక్టర్ బి సురేష్ మాట్లాడుతూ ,శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని గణితంలో విభిన్న పద్ధతిలో వివిధ సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని మరియు గణితం పై మక్కువ ఉంటే ఎన్నో విజయాలు సాధించవచ్చని అన్నారు.గణితం అంటే ఒక క్రమశిక్షణ అని విద్యార్థులకు తెలియజేశారు .ఈ వేడుకలో గణిత విభాగం అధ్యాపకులు డాక్టర్ నాగరాజు ,డాక్టర్ మధు,డాక్టర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## 28 న చలో జనగామ -టీఎస్ యుటిఎఫ్

**పాలమూరు సూర్యన్యూస్:** ఈనెల 28,29 తేదీలలో జనగామ జిల్లా కేంద్రంలో జరగనున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు, రాష్ట్ర విస్తృత సమావేశాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ అర్బన్ మండల అధ్యక్షులు హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ విద్యా సదస్సు కు ప్రొఫెసర్ నాగేశ్వర్, న్యాయ కోవిదులు ప్రో.మాడభూషి శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ ఏ. నర్సిరెడ్డి,విద్యావేత్తలు హాజరుకానున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, విద్యారంగ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సీసీకుంట ఎంబి సీయోను చర్చిలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మండలకేంద్రములోని ఎంబి సీయోను చర్చిలో ఎంబిగవర్నింగ్ కౌన్సిల్ జిసి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిసి సెక్రెటరీ రూపస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిసి ప్రసిడెంట్ రెవ.డాక్టర్.ఐపి ఆశీర్వాదం హాజరై క్రీస్తు జన్మదిన విశిష్ట గురించి అమూల్యమైన సందేశం అందించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి సమావేశానికి హాజరైన ఎంబి కాన్ఫరెన్స్ లోని సేవకులు దాదాపు 420 మందికి క్రిస్మస్ గిఫ్ట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జి సి ట్రెజరర్ టైటస్ రాజేందర్ ,బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ జి.యెనా,ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి.తిమోతి, ఎంఎస్.హ్యాపీ పాల్,సువార్త బోర్డు అధ్యక్ష కార్యదర్శులు రెవ.శాంతిదాత, రెవ. జేవియర్, ఎంబిడిఓ కార్యదర్శులు మారాడోనా, ఎస్.శేఖర్ స్థానిక పాస్టర్ రెవ.గిద్యోన్, చైర్మన్ జి.మోష చిన్నచింతకుంట ఫీల్డ్ చైర్మన్ రెవ.ఎస్.బి.జోసెఫ్ పాస్టర్ మక్తల్ ఫీల్డ్ చైర్మన్ ఈ.ప్రసాద్ అమరచింతా ఫీల్డ్ వైస్ చైర్మన్ రెవ.సి ఎ.జెర్మియా పాస్టర్ చిన్న చింతకుంట ఎంబి సీయోను చర్చ్ నాయకులు జి. పిలొగు, జి.ప్రతాప్ రాజు యాకోబు,ప్రవీణ్, యూత్ నాయకులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనీ వివిధ సంఘాల పాస్టర్లు నాయకులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు పలకలు, దుస్తులు పంపిణీ



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న అయ్యవారిపల్లి గ్రామపంచాయతీలో అంగన్వాడి సెంటర్ లో చదువుకుంటున్న విద్యార్థులకు పలకలు, దుస్తులు సర్పంచ్ వాగ్యానాయక్ పంపిణీ చేశారు. సోమవారం మండలంలో ఉన్న అయ్యవారిపల్లి గ్రామపంచాయతీలోని సర్పంచులు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకరణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,రాజేందర్ రెడ్డి లలిత, చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని భారతీయ శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు పాఠశాలలో విద్యార్థులకు గణిత శాస్త్రంలోని మెలుకువలను తెలియజేస్తూ గణితశాస్త్రంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీరంగస్వామి ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి రాందేవ్ రెడ్డి నటరాజ్ శేషయ్య మమత పద్మప్రియ దేవేంద్రం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం



**మక్తల్ సూర్య న్యూస్ :** మక్తల్ మండలంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలో భాగంగా మండల పరిధిలోని 39 గ్రామ పంచాయతీల్లో నూతన పాలకవర్గాల పదవీ బాధ్యతల స్వీకార మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ నెల 17 న జరిగిన మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఆయా గ్రామాల్లో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఉదయం నుండే గ్రామ పంచాయతీ కార్యాలయాలు కొత్త ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు, గ్రామస్తులతో సందడిగా మారాయి. అధికారులు నూతనంగా ఎన్నికైన ప్రతినిధులతో నిబంధనల ప్రకారం ప్రమాణ స్వీకారం చేయించి, బాధ్యతలను అప్పగించారు.సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. తమపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నేటి నుండి రాబోయే ఐదేళ్ల కాలం తమ గ్రామాలకు ఎంతో కీలకమని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ పనిచేస్తామని వారు ఉద్ఘాటించారు.ముఖ్యంగా గ్రామాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఎద్దడి, అంతర్గత రహదారుల వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వం అందించే నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి వార్డులోనూ ప్రగతి పనులు చేపడతామని సర్పంచ్‌లు ధీమా వ్యక్తం చేశారు. వార్డుసభ్యుల సహకారంతో, గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగుతామని వారు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని, విద్య, వైద్య రంగాల్లో గ్రామాలను ఉన్నత స్థితిలో నిలబెడతామని నూతన పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు.



## గోపాలపేట మండలంలో సర్పంచులు ఉప సర్పంచులు ప్రమాణస్వీకారం

### - జయన్న తిరుమలాపురంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పాల్గొన్నారు





**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండలంలోని 15 గ్రామ పంచాయతీలు ఉప సర్పంచులు వార్డు సభ్యులు సోమవారం ఆయా ఆయా గ్రామ పంచాయతీల దగ్గర గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు గోపాలపేట మండల కేంద్రంలో కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఉప సర్పంచ్ కేశవులు వార్డు సభ్యులచే పంచాయతీ కార్యదర్శి బాలరాజు ప్రమాణ స్వీకారం చేయించారు అదేవిధంగా మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో పేరి లోకారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం సొంత గ్రామం కావడంతో కార్యక్రమంలోప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి గ్రామ సర్పంచ్ గా కావాలి జ్యోతి ప్రమాణ స్వీకారోత్సవాలు పాల్గొని అభినందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.

## సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామపంచాయతీ సర్పంచిగా గెలుపొంది సోమవారం గద్వాల నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సర్పంచ్ గా, ఉప సర్పంచ్ గా, వార్డు మెంబర్లు గా ప్రమాణ స్వీకారం చేస్తూ పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు మీపై ఏ నమ్మకం పెట్టి మిమ్మల్ని గెలిపించాలో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రజలకు నిరంతరం సుపరిపాలన అందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలి అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధికి నావంతుసహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

## ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు





**చారకొండ, సూర్యన్యూస్:** మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో ఎర్రవల్లి గ్రామస్థులు సర్పంచ్ ఎన్నికలను బహిష్కరించారు. మిగత 16 గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు. ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించారు. మండల కేంద్రమైన చారకొండలో సర్పంచ్ గుండె విజేందర్‌ను ఎంపీడీవో శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ గుండె విజేందర్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. చారగొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ మాట్లాడుతూ చారకొండ లో ఉన్న ప్రజా సమస్యలను పదాన్నేతగా తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన పారిశుద్ధ్యం త్రాగునీరు,రోడ్లు, వీధి దీపాలు,వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం వారికి ఆయా గ్రామాల్లో గ్రామపెద్దలు, ప్రజలు, వివిధ పార్టీలు, కుల సంఘాల నాయకులు శాలువ. పూల మాలలతో ఘనంగా సన్మానించి శుభకాంక్షలు తెలిపారు.

## రాబోయే రోజుల్లో జడ్పిటిసి జనరల్ వస్తే జడ్పిటిసిగా పోటీ చేస్తా

### - కొత్లాబాదు మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి



కోయిలకొండ సూర్య న్యూస్: నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆశీర్వదిస్తే రాబోయే రోజుల్లో జడ్పిటిసి జనరల్ వస్తే కోయిలకొండ మండలం నుంచి జెడ్పిటిసిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుస్తానని కొత్లాబాద్ మాజీ ఎంపిటిసి రాజీరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచులలో 17 మంది సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారని తెలిపారు. అదేవిధంగా మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేశానని ఆయన తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి అన్ని స్థానాలను బీ ఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుండి జడ్పిటిసి టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిచి తీరుతానని ఆయన తెలియజేశారు.

# ప్రమాణ స్వీకారం చేసిన నూతన గ్రామపంచాయతీల పాలకవర్గం



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో సోమవారం నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు ఉప సర్పంచు లు వార్డు సభ్యులు ప్రత్యేక అధికారుల చేత ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో బ్రహ్మచారి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ పురుగుల యాదయ్య ఉప సర్పంచ్ భాస్కర్ 11 మంది వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని ఉల్లంపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ అరటి నర్మద వెనమల పల్లి లో సర్పంచ్ రామస్వామి తుమ్మల పల్లిలో సర్పంచ్ ఆరెకంటి లక్ష్మీదేవి కొండారెడ్డిపల్లిలోసర్పంచ్ పల్లెపాకులవెంకటయ్య సర్వారెడ్డి పల్లిలో సర్పంచ్ తెడ్లపల్లి స్వర్ణ సర్వారెడ్డిపల్లి తాండాలో సర్పంచ్ జీవన్ కోనేటిపూర్‌లో సర్పంచి పానుగంటి బాలయ్య తిరుమలగిరిలో సర్పంచ్ మూడవత్ నీల తిప్పారెడ్డిపల్లిలో సర్పంచ్ నూకం శ్రీనివాసులుగాజరలో సర్పంచ్ శ్రీపతిరావునిజాంబాద్‌లో సర్పంచ్ లక్ష్మమ్మ ఉమ్మాపూర్ లో సర్పంచ్ కొత్తూరి కవిత డిండి చింతపల్లిలో సర్పంచ్ రామ్ భీష్మ చౌదర్ పల్లిలో సర్పంచ్ ఎద్దుల గోపాలచూడామణి ఉల్పరలో సర్పంచ్ ముద్దమండ్ల కృష్ణయ్య మిట్టా సదగోడులో సర్పంచ్ మంద అరుణ పోతారెడ్డి పల్లిలో పల్లిలో సర్పంచి అలివేల జాజాలలో సర్పంచి జిలకర కాశమ్మ అన్నారంలో సర్పంచ్ మెరుగు గోవర్ధన్ రెడ్డి రంగాపూర్ లో సర్పంచ్ క్యామ మల్లయ్య రంగాపూర్ తండాలో సర్పంచ్ ధరావత్ రవీందర్ కోనాపూర్ లో సర్పంచ్ క్యామ మంజుల పోల్కంపల్లి లో సర్పంచ్ అంకునారమ్మ వెంకటాపూర్ లో సర్పంచ్ చిమ్ముల సువర్ణ ఉప్పలపహాడ్ లో సర్పంచ్ ఖలీల్ చాకలి గుడిసెల లో సర్పంచి పసుపులేటి శ్రీశైలం లతోపాటు ఉప సర్పంచులు వార్డు సభ్యులు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారుల చేత ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

## ప్రజా సంక్షేమమే నా లక్ష్యం : సర్పంచ్ విస్లావత్ మాణిక్యమ్మ



**కోయిల్ కోల్ల సూర్య న్యూస్:**గిరిజన సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ విస్లావత్ మాణిక్యమ్మ తెలిపారు. సోమవారం మండలంలో ఉన్న హనుమాన్ గడ్డ గ్రామపంచాయతీలో సర్పంచులు, వార్డ్ మెంబర్లు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గిరిజనులకు ఏ సమస్య వచ్చినా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న గిరిజనుల సహకారంతో గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. అనంతరం సర్పంచులను వార్డ్ మెంబర్లను గిరిజన నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుడు గ్రామ పెద్ద మహేందర్ నాయక్, ఉప సర్పంచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757